వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 20, డిసెంబర్ 2023 16 పేజీలు



## ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ శశాంక



*మహబూబాబాద్, ప్రభాతవార్త*

ప్రత్యేక ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అఖిలపక్ష పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళ వారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 20వ తేదీ నుండి ఈ ప్రక్రియను ప్రారంభించ నున్నట్లు తెలియ జేస్తూ 2024 జనవరి 6నుండి 22వ తేదీ వరకు అభ్యంత రాలు అంద జేయవచ్చ న్నారు.

16లో..

# పేదల గుడిసెలు... కూల్చారు

2లో..





- భూకబ్జాదారుల షెడ్లను వదిలేశారు..
- హన్మకొండలో మున్సిపాల్ అధికారులు నిర్వాహకం
- భూమాఫియాతో రెవిన్యూ, కూడా, కార్పోరేషన్ అధికారుల కుమ్మక్కు
- సర్వే నెంబర్ 964 ప్రభుత్వ గుట్టభూమిని 963గా మార్చి నకిలీ రిజిస్టేషన్లు
- బఫర్ జోన్ ప్రభుత్వ గుట్టస్థలాల్లో నిర్మాణాలే అనుమతులేలా....
- కబ్జాలపై ఇంటిలిజెన్స్ ఆరా


*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ రాజదాని తర్వాత రెండో రాజదానిగా పిలువబడుతున్న అతి ఖరీదైన ట్రైసిటి నగరంగా పేరుపొందిన హన్మకొండ నగరంలో భూకబ్జాదారులు రెచ్చిపోయి ప్రభుత్వ స్థలాలను గుట్టలను భూమాఫియా ముఠా గుట్టలను తొలిచి కోట్ల రూపాయల విలువ చేసే భూముల్లో కమర్షియల్ షెడ్లు నిర్మిస్తున్నప్పటికి వీరిని అదుపులో పెట్టే నాథుడే లేడా అని హన్మకొండ నగరవాసులు ఉన్నతాధికారుల తీరుపట్ల మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ నగరంలోని హంటర్‌రోడ్డు జూపార్కు ఎదురుగా మేయిన్ రోడ్డు పక్కన గల హన్మకొండ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 964లో ప్రభుత్వ గుట్ట స్థలాలు ఉండగా అట్టి స్థలాన్ని బఫర్ జోన్‌గా ప్రకటించారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దల అండదండలతో రెవిన్యూ కూడా కార్పొరేషన్ అధికారులు కుమ్మక్కయి సుమారు 2వేల గజాలకు పైగా కోట్ల రూపాయల విలువ చేసే స్థలాలపై కన్నేసిన భూమాఫియా గత ఏడాది క్రితమే రెవిన్యూ కూడా కార్పొరేషన్ అధికారులకు ముడుపులు చెల్లించి సర్వే నెంబర్ 964 ప్రభుత్వ స్థలాన్ని 963గా మార్చి నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను సృష్టించినట్లుగా తెలుస్తోంది. కాగా గతంలో ఈ కబ్జాలపై వార్త పత్రిక కథ నాలను వెలువరించగా కబ్జా దారులు వెనక్కి తగ్గారు. కాగా నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలతో లబ్ధిదారులకు భూ మాఫియా గణులు ఆరు ప్లాట్లను అమ్మేశారు. కాగా లబ్ధిదారులు అది ప్రభుత్వ భూమి అని తెలియక కోట్ల రూపాయలు భూమాఫియాకి ఇచ్చి కొనుగోలు చేసి లభోదిబోమంటున్నారు. కాగా ఎన్నికల వేల మల్లి భూకబ్జాదారులు రెచ్చిపోయి రాత్రికి రాత్రే అమ్ముకున్న ప్రభుత్వ స్థలాలనే కాకుండా గుట్టలను తొలచి కమర్షియల్ షెడ్లను రాత్రికి రాత్రే నిర్మించారు. కాగా బండరాళ్లను కొట్టుకొని జీవించే వడ్డెరలు ఆ షెడ్ల పక్కనే గుడిసెలు వేసుకున్నారు. బఫర్ జోన్ ప్రభుత్వ గుట్ట స్థలాల్లో అనుమతులు లేకున్నా కమర్షియల్ షెడ్లను నిర్మిస్తున్న కన్నెత్తి చూడని వైనం కాగా ఈ భూకబ్జాదారుల బాగోతాలను వార్త పత్రిక ఇటీవలనే వరుస కథనాలతో వెలుగులోకి తీసుకురాగా దీనిపై ఉన్నతాధికారులు స్పందించి నిర్మాణాలను కూల్చాలని ఆదేశించగా అసలు భూకబ్జాదారుల కమర్షియల్ షెడ్లను వదిలేసి గుట్టలు మింగిన భూ బకాసురులను ఏమనకుండా పేదలు వేసుకున్న గుడిసెలను మంగళవారం కూల్చేసి చేతులు దులుపుకున్నారు. కాగా మున్సిపల్ అధికారుల నిర్వాహకం పట్ల హన్మకొండ

## కొత్త రేషన్ కార్డులు కోసం 28 నుంచి దరఖాస్తుల... స్వీకరణ

16 పేజీలో...

గ్రామాల్లోనే ఎంపిక



*ప్రభాతవార్త- బాలసముద్రం:*

తెలంగాణలో ఏళ్లుగా గంపెడా శలతో ఎదురు చూస్తున్న పేదల కల తీర బోతోంది. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొత్తగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. డిసెంబర్ 28 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దర ఖాస్తులు స్వీకరించ నున్నారు. దీంతో పాటు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో మార్పులు,చేర్పులూ,తప్పులు సరిచేయడం తదితర అంశాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించనున్నారు.ఈ నెల 28 నుంచి రాష్ట్రషంలోని ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తామని,కొత్త రేషన్ కార్డులు,పింఛన్లు,హౌసింగ్‌పై గ్రామ సభలో నిర్ణయం మేరకు లబ్దిదారులను ఎంపిక చేస్తామని పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసే బియ్యం పక్కదారి పట్టకుండా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చారు.

- బిల్లును ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ధన్యవాదాలు
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా.దనసరి అనసూయ



## గిరిజన యూనివర్సిటీ.... మంజూరు

వివరాలు 16 లో..

*ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

హైదరాబాద్‌లో శీతాకాల విడిదికి విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. సీతక్క మంగళవారం కలిసి సమ్మక్క సారలమ్మ కేంద్ర విశ్వవిద్యాలయానికి చట్ట బద్ధత కల్పిస్తూ బిల్లును ఆమోదించిన సందర్భంగా కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ నెలలో రామప్పకు రాష్ట్రపతి వచ్చిన సందర్భంగా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని తాను కోరడం జరిగిందని అన్నారు. 2014 లో రాష్ట్ర విభజన హామీ ప్రకారం ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఆనాటి కాంగ్రేస్ పార్టీ హామీ ఇవ్వడం జరిగిందని, దీనితో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని తెలిపారు. అన్ని రకాలుగా వెనుకబడిన ములుగు జిల్లా అభివృద్ధి చెందుతుందని, గిరిజన యూనివర్సిటీకి 889 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని అన్నారు. వీలైనంత త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

## నీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలు పరిష్కరించండి

2లో..

**ప్రజలకు శుద్ధమైన మంచినీటిని అందించాలి**
**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో నీటి సరఫరా తీరుపై సమీక్షా సమావేశం**

*ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్*

నగరంలోని నీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరించాలని, అలాగే మంచినీటి పైపులైన్ల లికేజీలు అయిన చోట ఎప్పటి కపుడు నాణ్యతతో కూడిన మరమ్మ తులు చేసి నగర ప్రజలకు శుద్ధమైన మంచినీటిని సరఫరా అయ్యేలా చూడాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధి కారులను ఆదేశించారు. మంగళవారం

# పెద్దతండా మాజీ సర్పంచ్ కిషన్‌నాయక్ గుండెపోటుతో మృతి

## -మాజీమంత్రి సత్యవతిరాథోడ్ సొదరుడి మరణంతో పెద్దతండాలో విషాదచాయలు

కురవి,డిసెంబర్19,ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాతిమడుగు పెద్దతండాకు చెందిన మాజీ సర్పంచ్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సొదరుడు గుగులోతు కిషన్ నాయక్ మంగళవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో పెద్దతండాలో విషాదచాయలు అలుము కున్నాయి. ఉదయమే కిషన్‌నాయక్ అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగానే మృతిచెందాడు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత కిషన్‌నాయక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆమె మాట్లాడుతూ



కిషన్‌నాయక్ అందరితో కలసిమెలసి ఉండేవాడని బిఆర్ఎస్ పార్టీకి ఎంతో సేవ చేశాడన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. సర్పం చ్‌గా ఉన్న సమయంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడన్నారు. వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ శశాంక మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావులు నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, బారాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల



నరేష్‌రెడ్డిలు కిషన్‌నాయక్ మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయా పార్టీలకు చెందిన ప్రము కులు, నాయకులు భారీసంఖ్యలో పెద్ద తండాకు చేరుకొని కిషన్‌నాయక్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# నడికూడలో బైక్ దొంగతనం

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలో సోమవారం సాయంత్ర సమయంలో బైక్ అపహరణ జరిగినట్టుగా గ్రామంలో తెలుస్తున్న సమాచారం.నడికూడ మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి యుగందర్ తన వ్యక్తిగత పనుల నిమిత్తం నడికూడ వాగు వద్దకు సోమవారం సాయంత్రం వెళ్ళగా బైక్ పెట్రోల్ అయిపోయిదని అక్కడే పెట్టి ఇంటికి వచ్చి గంట తర్వాత వెళ్ళి చూసేసరికి బైక్ కనపడకపోవడం,వెతికినా దొరకలేదని సమాచారం తెలిసింది.

# వైభవంగా శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

## పల్లకి సేవలో పాల్గొన్న గందె కల్పన నవీన్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



మార్గశిర షష్టి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జననంతో పాటు వారి కళ్యాణం నిర్వహించడం ఒక ప్రత్యేకత. వరంగల్ మహానగరం ఎల్లమ్మ బజార్‌లోని శ్రీ నాగేంద్ర స్వామి భజన మందిరం వరంగల్ 28 డివిజన్ కార్పొరేటర్ గందెకల్పన నవీన్ ఆధ్వర్యంలో వైభంగా నిర్వహించారు. శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా గందె కల్పన నవీన్ విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం పుర వీధుల గుండా స్వామి వారికి పల్లకి సేవ ఎల్లంబజార్ దేవస్థానం నుండి బయలుదేరి పిన్నవారి వీధి, బట్టల బజార్, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ముందు నుండి మళ్లీ దేవాలయం చేరుకుంది. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు భక్తి శ్రద్ధలతో పల్లకి సేవలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన అర్చకులు కమల్ శర్మ, వ్యవస్థాపకులు వేముల రామకృష్ణ అండ్ బ్రదర్స్, గందె నవీన్, యాదా శ్రీమన్నారాయణ, బేజుగం, విజయ్, కళ్యాణ్, ప్రభాకర్, సంతోష్, నారాయణ, కార్తీక్, భక్తులు పాల్గొన్నారు.

# నన్ను గెలిపించుకున్న ప్రజల కష్ట,సుఖాల్లో పాలుపంచుకుంటాను

## ఎమ్మెల్యే మురళినాయక్‌కు అభినందనసభ

నెల్లికుదురు,డిసెంబర్ 19, ప్రభాతవార్త

నన్ను గెలిపించుకున్న మహబాద్ నియోజకవర్గ ప్రజలకు అండగా,కష్ట,సుఖాల్లో పాలుపంచుకుంటూ,అభివృద్ది,సంక్షేమం కోసం పాటుపడ్తానని స్దానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అన్నారు.కాంగేస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత నూతనంగా మండలానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని పంక్షన్‌హాల్‌లోఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ హాజరుగా,మండలంలోని వివిద గ్రామాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు గ్రామాల వారిగా శాలువాలతో సన్మానించి,పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....తనపై నమ్మకం, విశ్వాసంతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటామన్నారు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రేస్ పార్టీ కార్యర్తలను నానా ఇబ్బందులు పెట్టారని,ఐనా ఓర్చుకుని ఇందిరమ్మ రాజ్యంకోసం,మురళినాయక్‌పై నమ్మకంతో గెలిపించుకున్న ప్రజల శ్రమవృదా కాదన్నారు.ఎమ్మెల్యేగా ప్రజల్లోకి వస్తూ,కష్ట సుఖాలను తెలుసుకుంటూ ప్రజలతో మమెకమైన పాలనకొనసాగిస్తానన్నారు.ప్రభుత్వ భూఆక్రమణ దారులు ఉంటే స్వచ్చంధంగా ప్రభుత్వాని అప్పగించాలని,లేని యెడల వారికి సరైన ట్రీట్



మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.పార్టీలో కొత్తపాత అనే తారతమ్యం లేకుండా అందరు కలిసి పనిచేద్దామన్నారు.పార్టీలో చేరికలుంటే అయా గ్రామ కమిటీల అభీష్టం మేరకే చేర్చుకోవడం జరుగుందన్నారు.ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్,జిల్లా సత్యపాల్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,బైరు అశోక్,పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్,గోగుల మల్లయ్య,సీనియర్ వలబోజు వెంకటేశ్వర్లు,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,ఎంపిటీసి ఫోరం రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,మద్ది రాజేష్,పులి వెంకన్న,సలుగు హన్మంతు,నెల్లికుదురు ఉప సర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య,లతోపాటు జిల్లా,మండల నాయకులు, వివిద గ్రామాల పార్టీ ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యవర్గ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలు పరిష్కరించండి

## ప్రజలకు శుద్ధమైన మంచినీటిని అందించాలి

## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

## ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో నీటి సరఫరా తీరుపై సమీక్షా సమావేశం

ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్



నగరంలోని నీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరించాలని, అలాగే మంచినీటి పైపులైన్లు లికేజీలు అయిన చోట ఎప్పటికపుడు నాణ్యతతో కూడిన మరమ్మతులు చేసి నగర ప్రజలకు శుద్ధమైన మంచినీటిని సరఫరా అయ్యేలా చూడాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) లోని నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యల, సమర్ధవంతంగా చేపట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా ఇంజనీరింగ్ విభాగం పబ్లిక్ హెల్త్ విభాగాలు సమన్వయంతో పని చేసి నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు అరికట్టాలని, బల్దియా వ్యాప్తంగా ఉన్న డబుల్ నల్లా కనెక్షన్లను, ఏఈలు డివిజన్ల వారీగా గుర్తించాలని, ఇదేక్రమంలో రెవెన్యూ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమయాత్తం కావాలని నీటి వృథాను అరికట్టడానికి ప్రస్తుతం చేపడుతున్న చర్యలకు తోడు అదనంగా చేపట్టి సమర్ధవంతంగా నిర్వహించడానికి సలహాలు అందించాలని, త్వరంలో మరోమారు సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నగరంలోని నీటి సరఫరా తీరుకు సంబంధించిన సమగ్ర సమాచారంతో హాజరు కావాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కన్సటెంట్ రమి, ఎస్ఇ ప్రవీణ్ చంద్ర, ఈఈలు శ్రీనివాస్, రాజయ్య, శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుడిసెలు కూల్చారు

## మొదటి పేజి తరువాయి :

లభోదిబోమంటున్నారు. కాగా ఎన్నికల వేల మల్లి భూకబ్జాదారులు రెచ్చిపోయి రాత్రికి రాత్రే అమ్ముకున్న ప్రభుత్వ స్థలాలనే కాకుండా గుట్టలను తొలచి కమర్షియల్ షెడ్లను రాత్రికి రాత్రే నిర్మించారు. కాగా బండరాళ్లను కొట్టుకొని జీవించే వడ్డెరలు ఆ షెడ్ల పక్కనే గుడిసెలు వేసుకున్నారు. బఫర్ జోన్ ప్రభుత్వ గుట్ట స్థలాల్లో అనుమతులు లేకున్నా కమర్షియల్ షెడ్లను నిర్మిస్తున్న కన్నెత్తి చూడని వైనం కాగా ఈ భూకబ్జాదారుల బాగోతాలను వార్త పత్రిక ఇటీవలనే వరుస కథనాలతో వెలుగులోకి తీసుకురాగా దీనిపై ఉన్నతాధికారులు స్పందించి నిర్మాణాలను కూల్చాలని ఆదేశించగా అసలు భూకబ్జాదారుల కమర్షియల్ షెడ్లను వదిలేసి గుట్టలు మింగిన భూ బకాసురులను ఏమనకుండా పేదలు వేసుకున్న గుడిసెలను మంగళవారం కూల్చేసి చేతులు దులుపుకున్నారు. కాగా మున్సిపల్ అధికారుల నిర్వాహకం పట్ల హన్మకొండ న్యూశాయంపేట నగర వాసులు మండిపడుతున్నారు. ఈ భూకబ్జాల వ్యవహారాలపై అటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, నూతనంగా ఇటీవలె ఎన్నికైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికి కమర్షియల్ షెడ్లను కూల్చకపోవడం







పట్ల అధికారుల తీరును హన్మకొండ నగర వాసులు నిరసిస్తున్నారు. గతంలో భూకబ్జాదారుల నుండి లక్షలాది రూపాయల మామూళ్లను మింగేసిన అధికారులు నకలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించకుండానే రూపాయల కోట్ల విలువైన భూములను అందులో నిర్మించిన షెడ్లను కూల్చకపోవడం శోచనీయమని నగర ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

### కబ్జాలపై ఇంటలీజెన్స్ ఆరా..?

కాగా ప్రభుత్వ గుట్ట స్థలాలను బఫర్ జోన్‌గా ఉన్న ఏరియాలో కొండ గుట్టలను కరిగించి భూములను మింగేస్తున్న భూక్జాదారుల వెనుక ఉన్న పెద్దలెవరో వార్త కథనాలపై స్పందించిన ఇంటలీజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అసలే ప్రభుత్వ కార్యాలయాలకు గానీ గూడు లేని నిరుపేదలకు నివేశ స్థలాలు లేక ప్రభుత్వాన్ని వేడుకున్నప్పటికి గజం ఖాళీ జాగా లేదని చెబుతున్న ఉన్నతాధికారులు మరి నగరం నడిబొడ్డున మేయిన్ రోడ్డు పక్కనే జరుగుతున్న భూకబ్జాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా కబ్జాలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని హామీలు ఇచ్చి అధికారాన్ని చేపట్టిన ఎమ్మెల్యేలు వెంటే స్పందించాలని ఈ భూమాఫియా వ్యవహారాన్ని నిగ్గు తేల్చాలని హన్మకొండ నగర ప్రజలు కోరుతున్నారు.

## అడిషనల్ కలెక్టర్‌ను రాధికగుప్తాను కలిసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



ప్రభాతవార్త– సుబేదారి: హన్మకొండ జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్రీమతి రాధికగుప్తని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు టిపిసిసి కార్యదర్శి ఈవి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన జూకల్ విద్యార్థిని వైష్ణవి

**-అభినందించిన సర్పంచ్ మహేందర్**



చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త
మండలంలోని జూకల్ ఉన్న పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని ఆసంపల్లి వైష్ణవి అథ్లెటిక్స్ హోటల్లో ఉత్తమ క్రీడా ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గిరగాని కృష్ణ తెలిపారు.

## మిట్టపల్లి మిత్ర మండలి ఆధ్వర్యంలో..



చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త
మండలకేంద్రంలోని మిట్టపల్లి మిత్రమండలి ఆధ్వర్యంలో మిట్టపల్లి సురేందర్ తండ్రి నరసయ్య వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం సివిల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వివేక్, రెడ్డి నర్సు, విజయ కుమారి, స్టాఫ్ నర్సులు కట్కూరి రాణి, స్వాతి, ఉదయశ్రీ, ఎస్ఎస్ఓలు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామికి రుద్రాభిషేకం



ధర్మపురి, ప్రభాతవార్త : దత్తాత్రేయ నవరాత్రోత్స వాల్లో భాగం గా ధర్మపురి క్షేత్రంలోని శ్రీరామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో గల దత్తాత్రేయ స్వామి వారికి మొదటి రోజు మంగళవారం అర్చ కులు రుద్రాభి షేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు పాలెపు ప్రవీణ్‌శర్మ, విశ్వనాథ శర్మలు స్వామివారికి కలశపూజ, పురుషసూక్తం, లక్ష్మీసూక్తంతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో దత్తాత్రేయ స్వామి వారితో పాటు శ్రీరామలింగేశ్వర స్వామి ఆల యాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన జిల్లా పిఆర్టీయు టిఎస్ అధ్యక్షకార్యదర్శులు



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :
ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి జగిత్యాల జిల్లాకు విచ్చేసిన ఆది శ్రీనివాస్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, బోయినపల్లి ఆనందరావులు.

## బూత్ స్థాయి అధికారులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు



వీణవంక, ప్రభాత వార్త:
త్వరలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా మంగళవారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిఎల్ఓలకు ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ తిరుమల రావు, ట్రైనర్ భాస్కర్, కరుణాకర్ లు ఫారం 6,7,8 లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పరిశీలకులు నాగరాజు, ప్రత్యూషతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా దూమల గంగారాం మాదిగ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :
మహాజన సోషలిస్టు పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా దూమాల గంగారాం మాదిగ ఎన్నికయ్యారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా ఇంచార్జి గంధమల నాగభూషణ్ అధ్యక్షతన జరిగిన ఎంఎస్పీ, ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమావేశంలో మహాజన సోషలిస్టు పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా దూమాల గంగారాం మాదిగ, జగిత్యాల జిల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేటుపల్లి లక్ష్మణ్ మాదిగ, జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా బెజ్జంకి సతీష్‌మాదిగ, కాశివత్తుల లక్ష్మీరాజు మాదిగ, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా అరికిల్ల సతీష్‌మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులుగా బోనగిరి కిషన్, ముల్కల శ్రీనివాస్, దెయ్యాల హన్మంత్, జిల్లా కార్యదర్శిగా బాలె అంజన్న, జిల్లా సహాయ కార్యదర్శిగా మీసాల సాయిలును ఎన్నుకున్నారు. అనంతరం దుమాల గంగారాం మాట్లాడుతూ మహాజన నేత మందకృష్ణమాదిగ మా మీద నమ్మకంతో మహాజన సోషలిస్టు పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసే విధంగా ఈ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. సామాజిక న్యాయం ఎజెండాతో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడ్డ మహాజన సోషలిస్టు పార్టీని బడుగు బలహీన వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రజా సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారంకై ముందు నిలబడతామన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై కష్టపడి పనిచేస్తామని అన్నారు. మా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నూటికి నూరు శాతం నెరవేరుస్తామని మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి, జగిత్యాల జిల్లాలో ఉన్నటువంటి ఎంఎస్పీ ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులకు, అనిక్క అనుబంధ సంఘాల నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## కేసముద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



కేసముద్రం, డిసెంబర్ 19, ప్రభాతవార్త
కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న విజ్ఞప్తి చేసారు. కేసముద్రం మార్కెట్‌యార్డు ప్రాంగణంలో ఎంసిపిఐయు, ఏఐసిటియుల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంత విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు డిగ్రీ కళాశాల లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేసముద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సాధించేందుకు పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో ఎంసిపిఐయు జిల్లా కమిటీ సభ్యుడు జాటోతు బిచ్చానాయక్, ఏఐసిటియు నాయకులు రమణ, సురేష్, ఉప్పలయ్య, నాగయ్య, వెంకన్న, రమేష్, మల్లయ్య, శ్రీను, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో గిరిజన ఆశ్రమ విద్యార్థినీల ప్రతిభ

**-అభినందించిన బోధన సిబ్బంది**



కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో మంగళవారం అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రాస్ కంట్రీ పోటీలలో అండర్-16 బాలికల విభాగంలో నిర్వహించిన రెండు కిలోమీటర్ల పరుగు పందెంలో కాటారం మండలం మేడిపల్లిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.వైష్ణవి, వి.శ్వేత అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానంలో రాణించారు. ఆసిఫాబాద్‌తో జరిగే ఎస్‌జిఎఫ్ క్రీడలు ఖోఖోలో బి, అవర్ల రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, పీడి వీరన్న, ఉపాధ్యాయులు రమాదేవి, శైలజ, ద్వివశ్రీ, శిరీష, పూర్ణచంద్రశేఖర్, సంపత్, పురుషోత్తం, రమ రంజిత్, రాజ్ కుమార్‌లు అభినందించారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు

కేసముద్రంరూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త
మండలంలోని తాళ్లపూసపల్లి జిల్లాపరిషత్ పాఠశాల నుండి ప్రమోషన్, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న వైస్ ఎంపిపి రావుల నవీన్‌రెడ్డి మాట్లాడుతూ పూసపల్లి పాఠశాలలో 8 సంవత్సరాలు పనిచేసి విద్యార్థులకు ఎంతో విద్యనేర్పిన గురువుల సేవలను కొనియాడారు. తాళ్లపూసపల్లి గ్రామం వారందించిన సేవలకు ఎప్పుడు ఋణపడి ఉంటుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి పేరు తేవాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ప్రతి ఉపాధ్యాయునికి బదిలీ తప్పదని అన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల్లో యాదగిరి, కోట్య, మల్లారెడ్డి, సోమయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ నరేష్‌కుమార్, శ్రీనివాస్, గోపికృష్ణ, జావిదుల్ల బేగ్, కుమారస్వామి, భార్గవి, రమేష్, ఫాహిం, నసిరుద్దీన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వాములవుదాం..

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకం అర్హులైన నిరుపేదలకు తప్పనిసరిగా అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని, సమిష్టి కృషితో పనిచేసి అభివృద్ధిలో అందరం భాగస్వాములవుతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాయలయంలో ఎంపిపి యార సుజాత-సంజీవరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. బెల్ట్ షాపులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని మూసివేయాలని, అర్హులైన ఫెన్షన్‌దారులకు గత కొన్ని సంవత్సరాల నుంచి ఫెన్షన్ రావడం లేదని, సదరం క్యాంప్‌లు కూడా ఏర్పాటు చేయడం లేదని పలువురు ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, బెల్ట్‌షాపుల నిర్మూలనకు మండల ఏకగ్రీవ తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని ఎమ్మెల్యే అన్నారు. త్వరలోనే గ్రామాలల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి కొత్త ఫెన్షన్‌లు, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులను అందిస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలో 100పడకల ఆసుపత్రిలో సిటీ స్కానింగ్, ఎమ్మారై స్కానింగ్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతూ..ప్రయివేట్ ఆసుపత్రి లో వేలాది రూపాయలు చెల్లించడం జరుగు తుందని అన్నారు. త్వరలో వీటన్నిటికీ శాశ్వతం పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అన్నారు. నిత్యం ప్రలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.




**-యంజేపి గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే..**

సర్వసభ్య సమావేశ అనంతరం మండల కేంద్రంలోని మహత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కోంటున్న సమస్యలను అడగిఇ తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఉపాధ్యాయులను సూచించారు.

**-ఎమ్మెల్యేకు వినతులు...**

యంజేపి పాఠశాలలోని, సమస్యలపై పాఠశాల ఉపాధ్యాయ బృందం, అలాగే మండల విద్యావనరుల కేంద్రాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, రెవెన్యూ శాఖ నుండి ఇతర శాఖలకు వెళ్లిన విఆర్ఓలు తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గండ్ర వినతి పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటి సారిగా సభకు రావడం పట్ల పలు వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి. పూలబోకేలు ఇచ్చి ఘన సన్మానం చేశారు. ఈసమావేశంలో జడ్పీటీసీ జోరుక సదయ్య, డిఆర్‌డిఓ పురుషోత్తం, తాసీల్దార్ సునీత, యంపిడిఓ కృష్ణవేణీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పలు శాఖల జిల్లా ఉన్నతాధికారులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, ఎర్రబెల్లి పున్నంచందర్ రావు, నరహరి బక్కిరెడ్డి, నడిగోటి రాము, తక్కలపల్లి రాజు, రఫీ, మండ రవి, క్యాతరాజ్ సాంభమూర్తి, క్యాతరాజ్ రమేష్, పోలేనేని లింగారావు, కేతిపల్లి తిరుపతి రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో గిరిజన ఆశ్రమ పాఠశాల..!

**-విద్యార్థుల హాజరు పాత పద్ధతిలోనే..**

**-ఇదే అదునుగా అధికారుల ఇష్టారాజ్యం**

**మల్హర్‌రావు, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతి గృహంలో అధికారుల ఇష్టారాజ్యం కొనసాగుతుంది. జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతో వార్డెన్ చెప్పిందే వేదంగా, చేసిందే న్యాయంగా సాగుతుంది. ప్రస్తుత వాతావరణంలో అత్యాధునికమైన పరికరాలతో విద్యార్థులు, అధ్యాపకుల హాజరు నమోదు యంత్రాలు అందుబాటులో ఉన్న అంటివేవీ ఇక్కడ కనిపించవు. పాత పద్ధతిలోనే పేపర్‌పై నమోదు చేస్తుండడంతో క్షేత్రస్థాయిలో విద్యార్థుల సంఖ్య, కాగితాలలో నమోదవుతున్న సంఖ్య భారీ తేడా ఉంటుంది. హస్టల్లో నివాసం ఉంటున్న విద్యార్థుల సంఖ్య పదిలోపుండగా, పాఠశాల విద్యార్థుల సంఖ్య 15లోపు ఉంది కానీ రిజిష్టర్‌లో 100మంది విద్యార్థుల పేర్లు నమోదు చేసి ప్రభుత్వం నుండి వస్తున్న అన్ని వసతులను సదుపాయాలను పొందుతున్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటాయించబడుతున్న బియ్యం, పప్పులు, సబ్బులు, ఇతర సామాగ్రి పక్కదారి పడుతున్న పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. వసతి గృమంనకు సంబంధించిన రిజిష్టర్లు, ఇతర ఫైళ్ల విషయంలో వార్డెన్, సిబ్బంది గోప్యత పాటిస్తున్నారు. ఇట్టి విషయమై వార్డెన్ సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టిసారించి విద్యార్థులకు మెనూ ప్రకారం అందవలసిన అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**మల్హర్‌రావు, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

మండలంలోని కాపురం, తాడిచర్లలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు తాడిచర్ల శాఖ ఆధ్వర్యంలో ఎంవి రూరలన ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ కళాజాత వారిచే బ్యాంకు పథకాలపై బ్యాంకు స్కీమ్స్ పై రైతులకు క్రాఫ్ లోను, పొదుపు మహాిళలలకు పొదుపులోను, ఎడ్యూకేషన్ లోను, హౌసింగ్ లోను, వాహన లోను, గోల్డ్‌లోను ముఖ్యంగా సామాజిక భద్రత పథకాలు ప్రధానమంత్రి సురక్ష భీమా యెజాన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన అటల్ ఫెన్షన్ యోజన నగదురహిత లావాదేవీలు సైబర్ మోసాలపై మాటల ద్వారా పాటల ద్వారా మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అర్థమైనటువంటి రూపకంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎన్.శ్రీనివాస్ రావు, బ్యాంకు సిబ్బంది, కళాజాత బృందం సభ్యులు,పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి

**-మహముత్తారం టిజీబి మేనేజర్ సంతోష్**

**-టిజీబి ఆధ్వర్యంలో కనుకునూర్‌లో అవగాహన సదస్సు**

**మహముత్తారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్ అన్నారు. మంగళవారం మండలంలోని కనుకునూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మహముత్తారం శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షర్యాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహముత్తారం సిఎఫ్ఎల్ కౌన్సిలర్ రాజేష్, బాలక్రిష్ణ, కనుకునూర్ సిఎస్‌పి రాజు, కళాబృందం స్వామి, టిజీబి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ప్రజలు లేని ప్రజావేదిక..!

**-సామాజిక తనిఖీపై అవగాహన కల్పించిన అధికారులు**



**మల్హర్‌రావు, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికలో ప్రజలు లేక ఖాళీ కూర్చీటు దర్శనమిచ్చాయి. మండలంలోని 15గ్రామ పంచాయతీలలో ఏప్రిల్ 2022నుండి మార్చి 2023 వరకు జరిగిన ఉపాధి హామీలో 207 పనులు జరుగగా 45729873రూపాయలు, అటవీ శాఖ ద్వారా 148380 రూపాయాలు, పంచాయతీరాజ్ ద్వారా 48పనులకు గాను 62953031రూపాయల ప్రభుత్వం చెల్లించింది. ఇందులో సామాజిక తనిఖీ ద్వారా 61,812 రూపాయల అవకతవకలు జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఇట్టి రూపాయలను సంబంధిత అధికారుల నుండి రికవరీ చేస్తామని తెలిపారు. ఆకర్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహాల్‌రావు, అడిషనల్ డిఆర్‌డిఓ అవినాష్, జిల్లా విజిలెన్స్ అధికారి రూబీ నా, క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరంసింగ్, అంబుల్ మెన్ శ్రీనివాస్, ఏపిఓ గిరి హరీష్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో కూలీలు తగ్గకుండా చూడాలి

**-మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**




**మహముత్తారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

ఉపాధి పనుల్లో ప్రతి గ్రామంలో 50మంది కూలీలు తగ్గకుండా పనులు పనికి వచ్చేలా చూడాలని మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ, ఏపిఓ, కంప్యూటర్ ఆపరేటర్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈసందర్భంగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో నర్సరీకి బ్యాగులు పంపిణీ చేసినందున వెంటనే బ్యాగులలో ఎర్ర మట్టి నింపి విత్తనాలు నాటడానికి సిద్దంగా ఉండాలని చెప్పారు. అలాగే పని చేసిన కూలీలకు వెంటనే కూలీ డబ్బులు వచ్చేలా చూడాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఏపిఓ మోరె కుమారస్వామి, ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, కంపూర్యటర్ ఆపరేటర్లు హాజరయ్యారు.

## రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

ప్రభాతవార్త-సుబేదారి:
సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గండు శ్రీనివాస్ గౌడ్, బి.అఖిల్ కుమార్ గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త

## దళారి చిత్రాన్ని వీక్షించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ప్రభాతవార్త-సుబేదారి:
హనుమకొండలోని ఏషియన్ శ్రీదేవి థియేటర్‌లో మంగళవారం ఆకృతి క్రియేషన్స్ పతాకంపై నిర్మించిన దళారి చిత్రంను చిత్ర యూనిట్ యొక్క విజ్ఞప్తి మేరకు వీక్షించారు. ఈ చిత్రం అన్ని కోణాల్లో బాగుందని, చిత్రము ప్రేక్షకధారణ పొందుతుందని నిర్మించిన దర్శకుడు హీరో హీరోయిన్‌తో పాటుగా చిత్ర బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ దర్శకుడు కాచిడి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత




ప్రభాతవార్త- బాలసముద్రం:
గత నెలలో మొబైల్ పోగొట్టుకున్న మహమ్మద్ ఫారు అనే వ్యక్తి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ అవుట్ చేసి డీసీపీచే వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ మిస్సింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సూచిస్తూ ఏమైనా సందర్భాలలో మీ యొక్క మొబైల్ ఫోన్స్ పోయినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంప్రదించాలన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శికి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు



ప్రభాతవార్త- సుబేదారి:
హైదరాబాద్‌లోని సెక్రటేరియట్లో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమితులైన బుర్రా వెంకటేశంగౌడ్ ఐఏఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్, ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గండు శ్రీనివాస్‌గౌడ్, బి.అఖిల్‌కుమార్‌గౌడ్, బుర్ర శ్యామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేయూలో పెన్షనర్స్‌డే..

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :
కాకతీయ యూనివర్శిటీలోని విశ్రాంత ఉద్యోగులు నేడు (బుధవారం) పెన్షనర్ డే కార్యక్రమాన్ని కామర్స్ విభాగంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్‌ను, మరొక అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావును ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో డాక్టర్ సంజీవరావు, డాక్టర్ నాగేశ్వర్‌రావు, చంద్రమౌళి, ఎన్ఎస్ఆర్ మూర్తి, లక్ష్మారెడ్డి, అమీన్, నరసింహమూర్తి, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ పండుగ హోదా కల్పించాలి



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :
దేశంలోనే అతిపెద్ద గిరిజన సాంప్రదాయ జాతరైన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ పండుగ హోదా కల్పించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రికి లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే గిరిజన జాతరకు దరిదాపు మూడుకోట్ల మంది గిరిజన గిరిజనేతర ప్రజలు హాజరయ్యే అతిపెద్ద జాతర అని, దేశంలో గిరి సంప్రదాయాన్ని ఈ ప్రాంత వనదేవతలను గౌరవించే విధంగా సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించి కేంద్రం కూడా జాతరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. అనేక సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఆదివాసీలు, గిరిజనులు సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని విజ్ఞప్తిచేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు కాబట్టి మీరైనా జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి కేయూలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :
కేయూ పరిధిలోని డిగ్రీ మొదటి, మూడవ ఐదవ సెమిస్టర్ పరీక్షలు నేటి(బుధవారం) నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో మొత్తం 1,83,942మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని, వారిలో బీఏ విద్యార్థులు 25,358, బీకాం విద్యార్థులు 61,578, బీఎస్సీ(బీ) విద్యార్థులు 47,266, బీఎస్సీ(ఎం) విద్యార్థులు 43,738, బీ ఒకేషన్‌లో 70మంది, బీబీఏలో 3,426మంది, బీసీఏలో 2,516మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని వారు తెలిపారు. ఆదిలాబాద్‌లో 45, ఖమ్మంలో 30, వరంగల్‌లో 47తో కలిపి మొత్తం 122పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తామని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ తిరుమల దేవి తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతాయన్నారు. మిగతా వివరాలకు కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని వారు కోరారు.

## ఆడిటోరియం వద్ద క్లీన్ అండ్ గ్రీన్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :
కేయూలో ఈనెల 28, 29, 30న జరిగే ఇండియన్ నేషనల్ హిస్టరీ కాంగ్రెస్ కాన్ఫరెన్స్ కొరకు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కో ఎడ్యుకేషన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఒకటి, రెండు యూనిట్ల ఆధ్వర్యంలో కేయూ ఆడిటోరియం చుట్టుపక్కల క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆడిటోరియంను ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో హిస్టరీ ఆచార్యులు ఆచార్య టి.మనోహర్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డితోపాటు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మహమ్మద్ ఆసిమ్ ఇక్బాల్, రాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్



ప్రభాతవార్త-సుబేదారి:
మాజీ కార్పొరేటర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మోహన్ రావు నయీంనగర్‌లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మోహన్ రావుతో పాటుగా వాసం శ్రీధర్, అభిలాష్, వేల్పుల పున్నం చందర్ కూడా చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంకేశ్వరపు సురేందర్, సీనియర్ నాయకులు, కే.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు ఖోఖో జిల్లా జట్లు ఎంపిక



ప్రభాతవార్త-సుబేదారి:
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే క్రీడో త్సవాలకు రాష్ట్రస్థాయికి ఉమ్మడి వరంగల్ జిల్లా బాల బాలికల జట్లను ఎంపిక చేశారు. మంగళవారం క్రీడాకారులను ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నందు జరిగే రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే తుది జట్టుకు జేఎన్ఎస్ గ్రౌండ్స్‌లో ఫిజికల్ డైరెక్టర్ రామన్న వాళ్ళ యొక్క అమ్మనాన్న జ్ఞాపకార్థం టీ షర్ట్స్‌ని బహుకరించారు. ఈ కార్య క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్జిఎఫ్ఐ సెక్రటరీ బొట్ల బిక్షపతి వెంకటరెడ్డి, విజయ్ కుమార్, రామ్మూర్తి రాంబాబు, సునీత, కృష్ణయ్య పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని ఎంపీడీఓ



–కార్పొరేటర్‌పై చెయ్యి చేసుకున్న కాంగ్రెస్ నాయకుడు

–ఎమ్మెల్యే సాక్షిగా డిష్యుం డిష్యుం

హసన్ పర్తి ప్రభాతవార్త:
నూతనంగా ఎన్నికైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మొదటిసారిగా షాదీముబారక్, కళ్యాణ్ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంతో హుందాగా జరిపించాలని హసన్ పర్తి, ఐలవోను మండలాల లబ్ధిదారుల సమావేశాన్ని నగరంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హసన్ పర్తి ఎంపీడీఓ సభా అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ప్రారంభించాడు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగరాజును ఆహ్వానించి, సంబంధిత గ్రామాల సర్పంచులను, ఎంపీటీసీలను, కార్పొరేటర్‌లను ఆహ్వానించాడు. అనంతరం 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్‌ను ప్రసంగించాలని కోరాడు. ఆ తర్వాత మరి కొంతమంది మాట్లాడుతున్న క్రమంలో, స్టేజి ముందు కూర్చున్న కాంగ్రెస్ నాయకుడు, ఒకటో డివిజన్ కార్పొరేటర్ సోదరుడు దేవరకొండ అనిల్‌ను స్టేజి పైకి రావాలని ఎంపీడీఓ అతి ప్రేమను ఉలకబోశాడు. దీంతో అనిల్ స్టేజ్ పైకి వెళ్లి కూర్చున్నాడు. ఇది గ్రహించిన 66వ డివిజన్ కార్పొరేటర్ ప్రోటోకారులను గుర్తు చేస్తూ, అనిల్‌ను స్టేజ్‌పై నుండి క్రిందికి పంపించాడు. అనిల్ అవమాన భారంతో స్టేజి పై నుండి క్రిందికి దిగి లబ్ధిదారుల్లో కూర్చున్నాడు. దీన్ని ఎంతో అవమానంగా భావించిన అనిల్ ఎంతో ఓపికతో చెక్కుల పంపిణీ ముగిసే వరకు ఓపిక పట్టాడు. ఎమ్మెల్యే వెళ్లిన వెంటనే కార్పొరేటర్ వద్దకు వెళ్లి కాలర్ పట్టి చేయి చేసుకోవడంతో ఒక్కసారిగా సభికులంతా ఆశ్చర్యానికి గురయ్యారు. అనిల్ అనుచర వర్గం సైతం కార్పొరేటర్‌పైకి వెళ్లడానికి గమనించిన కొంతమంది కార్పొరేటర్‌ను దూరంగా తీసుకెళ్లి, గొడవను శాంతింప చేశారు. ఆగ్రహానికి గురైన అనిల్ నేను దళితున్ని కాబట్టే స్టేజ్‌పై నుండి నిర్దాక్షిణ్యంగా అవమానిస్తూ దింపేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. అతని ఆవేదనను చూసిన ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు కార్పొరేటర్‌పైకి నానా బూతులు తిడుతూ తిరగబడ్డారు. దీంతో పరిస్థితిని గ్రహించిన కార్పొరేటర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మొన్నటి వరకు బీజేపీ ఒకటో డివిజన్ అధ్యక్షుడిగా ఉన్న అనిల్ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరాడు. ఒకటే పార్టీలో పనిచేసిన అనిల్, శివకుమార్‌లు ఇంత ద్వేషపూరితంగా మాట్లాడుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. కనీసం ప్రోటోకాల్ తెలవని ఎంపీడీఓకి బాధ్యతలు అప్పజెప్పడం ఈ గొడవకు కారణమని కాంగ్రెస్ నాయకులు వాపోయారు.

# సాక్షర భారత్ కో.ఆర్డినేటర్‌లను విధుల్లోకి తీసుకోవాలి



–ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి కొండా సురేఖను కలిసిన సాక్షర భారత్ కోఆర్డినేటర్‌లు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:
అక్షర జ్వాల నుండి సాక్షర భారత్ వరకు ఉద్యోగాలుగా గౌరవ వేతనంతో కోఆర్డినేటర్లుగా చేసినప్పటికీ 2008లో సాక్షర భారతన కోఆర్డినేటర్లుగా సీఓలుగా రాష్ట్రంలో 1700 మంది ఉండగా వీరంతా నిరక్షరాశులకు అక్షరాసులుగా తీర్చిదిదుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామానికి ఇద్దరిని తీసుకొని రెండు వేయ్యాల రూపాయల గౌరవ వతేనం ప్రభుత్వం ఇచ్చుకుంటు నియమించిన చరిత్ర ఉండగా రాష్ట్ర ప్రభుత్వం 2019 డిసెంబర్ 31 వరకు విసిఓలు రూ.2వేలు తీసుకొని జీవిస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విసీఓలను 11 ఏండ్లు చేసిన సాక్షర భారత్ నుండ తీసివేయగా అప్పటినుండి 4 ఏండ్ల వరకు దాదాపుగా సంవత్సరాలు నిరక్ష రాశులను అక్షర రాష్యులుగా తీర్చి దిద్దిన చరిత్ర సాక్షర భారత్ కో ఆర్డినేటర్లుగా ఉన్నప్పటికీ మేము చేసిన సేవాలు మరువలేనివి, గ్రామ కోఆర్డినేటర్‌లు ఆవేదన చెందుతూ మంగళవారం రోజున రాష్ట్ర జిల్లా మండల కోఆర్డినేటర్‌లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొండా సురేఖ, సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించి కోఆర్డినేటర్‌ల సమస్యలను వారికి తెలిపారు. రాత్రిపూట భడి చెప్పడమే కాకుండా గ్రామాల్లో పంచాయతీ నీటి బిల్లు, ఇంటి బిల్లులు ఎలక్షన్ డ్యూటీతో పాటు సమగ్ర సర్వే నిర్వహించిన వాటిలో సాక్షర భారత్ కోఆర్డినేటర్‌లు ముందు ఉండి ప్రభుత్వాన్ని సేవలను అందించినట్లు వివరించారు. కేవలం రూ.2వేలు గౌరవ వేతనం ప్రభుత్వము చెల్లించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక మండల కోఆర్డినేటర్‌లను రరోడ్డు పాలు చేసినట్లు వివరించారు. ఎంసిఓలతో పాటు గ్రామ కోఆర్డినేటర్‌లను విధుల్లోకి తీసుకోవడం మానేశారు అని, తెలంగాణలోని మండల కోఆర్డినేటర్‌లు గ్రామ కోఆర్డినేటర్లను వెంటనే విధుల్లోకి తీసుకొని గ్రామ పంఆయతీ అవసరాలకు వాడుకోవాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి సీతక్కకు కొండ సురేఖకు వినతి పత్రం అందించి సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా వారు కోరినట్లు పత్రికకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొలిపే సతీష్, జిల్లా నాయకులు, మండల నాయకులు, దాదాపు 50 మంది పాల్గొన్నట్లు వారు వివరించారు.

## పెరుగుతున్న భూముల రేట్లు

–పట్టణాలకు మించిన కట్టడాలు



ప్రభాతవార్త ఎల్కతుర్తి:
మండల కేంద్రంలో బస్టాండ్ వనవిహార్(పార్క్) సమీపంలో గజానికి 15 వేల నుండి 18 వేల వరకు పలుకుతుందని కాలనీ వాసులు అంటున్నారు. గత 9 ఏండ్ల కింద గుంటకు రూ.2లక్షల ఉన్న ఇంటి స్థలాలు 6 ఏండ్లలో పెద్ద మొత్తంలో అనగా గుంటకు 15 నుండి 20 లక్షల వరకు పెరిగిందని వారన్నారు. వన విహార్ బస్టాండ్ సమీపంలో అంత అభివృద్ధి లేకపోయిన షాపింగ్ కాంప్లెక్స్‌లు మండల కేంద్రంలో అంత బిజినెస్ లేకపోయినా అంత రెట్ పెరిగి పోవడం అచ్చర్యమని కొనుగోలు దారులు తెలిపారు. హన్మకొండ పట్టణ ప్రాంతానికి కేవలం 16 నుండి 18 కిలో మీటర్లు ఉన్నందున అంత రెట్ పలుకుతుందని అమ్మకము దారులు తెలియజేస్తూ అంత రేటు పెట్టాలిసివస్తుందని అన్నారు. ఎల్కతుర్తిలో 19 గ్రామాల్లో మాత్రం వ్యవసాయ భూముల రేట్లు గణనీయంగా పెరిగింది. అలాగే మండల కేంద్రంలో కూడా ప్లాట్లురెట్లు కూడా విపరింతంగా పెరిగింది. వన విహార్, పార్క్ ప్రాంతంలో రేట్లు మాత్రం ఇంక పెరిగే అవకాశాలు ఉన్నాయని అమ్మకము, కొనుగోలు దారులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హసన్ పర్తి ప్రభాతవార్త:
సోమవారం కేయుసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రామరం శివాని జూనియర్ కాలేజీ వద్ద రోడ్డు ప్రమాదంలో బందెల శ్రీనివాస్ అను వ్యక్తి మృతి చెందాడు. కెయుసీ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య కథనం ప్రకారం బందెల శ్రీనివాస్, అతని అన్న బందెల సాంబయ్య అను వ్యక్తులు ఇద్దరు అన్నదమ్ములు ముస్త్యాలపల్లి నడికూడా నుండి హైదరాబాద్ వెళ్లడం కోసం కాజిపేట్ వరకు బైక్ మీద వస్తుండగా ముందుగా వెళుతున్న ఆటోను నడుపుతున్న వ్యక్తి నిర్లక్ష్యంగా సడన్ బ్రేక్ వెయ్యడంతో ఆటో వెనకాలే వస్తున్న బందెల శ్రీనివాస్ బందెల శ్రీనివాస్ ఆటోకు తగిలి కిందపడడంతో వెంటనే అతని తల పగిలి తీవ్ర రక్తం స్రవం కావడంతో ముందుగా ఎంజీఎం వరంగల్ అక్కడి నుండి గాంధీ ఆసుపత్రి హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించాడు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెయుసీ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ



హసన్ పర్తి ప్రభాతవార్త:
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం నగరంలోని అంబేద్కర్ భవనంలో చేపట్టారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్ పర్తి, అయినవోలు మండలాలతో పాటు విలీన గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కళ్యాణ్ లక్ష్మీ అనేది అనేక ఏళ్ల క్రితం ఇప్పటి ములుగు జిల్లాలోని ఓ గ్రామంలో పురుడుపోసుకుందని గుర్తు చేశాడు. నిరుపేదలైన మహిళా సోదరీమణులకు ఈ కార్యక్రమంల ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని రానున్న రోజుల్లో నెరవేర్చుకుంటామని తెలిపారు. సుమారు 245 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, మడిపల్లె కాంగ్రెస్ నాయకుడు విజయ్, నాగారం సర్పంచ్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కేంద్ర మంత్రిని కలిసిన ఆకిరెడ్డి

రామప్ప గుడిని పరిరక్షించాలని వినతి



వెంకటాపూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :
భారత దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర పర్యాటక మంత్రి కిషన్ రెడ్డిని, రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్ రావు కలిశారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు గడువు దగ్గర పడుతున్నందున సింగరేణి బ్లాస్టింగ్‌లతో పొంచి ఉన్న ప్రమాదాన్ని వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ రామప్ప గుడికి 10 కిలోమీటర్ల దూరంలో సింగరేణి కంపెనీ ఓపెన్ కాస్టు మైనింగ్ చేయడానికి ప్రణాళిక తయారు చేశారని తెలిపారు. సింగరేణి బ్లాస్టింగ్‌లతో రామప్ప దేవాలయానికి ముప్పు వాటిల్లనుందని దీనిని ఎలాగైన నివారించి దేవాలయాన్ని పరిరక్షించాలని రామ్మోహన్ రావు కోరారు.

## ములుగు జిల్లాలో సిఎంఆర్ పెండింగ్ బియ్యం నిల్..

సివిల్ సప్లై ములుగు డిఎం. రాములు..





ములుగు జిల్లాలో సిఎంఆర్ పెండింగ్ బియ్యం ఏమీ లేవని సివిల్ సప్లై అధికారులు స్పష్టం చేశారు. గత సీజన్‌లోని సిఎంఆర్ బియ్యం ఇప్పటి వరకు 96 శాతం చెల్లించారని, ఇంకొక 4 శాతం మాత్రమే బియ్యం పెట్టాల్సి ఉందన్నారు. అది కూడా ఈ నెల 31 వరకు గడువు ఉన్నందున మిగతా బియ్యం సైతం చెల్లించేందుకు మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని సివిల్ సప్లై డిఎం. రాములు తెలిపారు. మిల్లర్లపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు మిల్లులను తనిఖీ చేస్తూ సిఎంఆర్ బియ్యం నిర్దేశించిన సమయంలో మిల్లర్లు పెట్టేలాచర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ములుగు జిల్లాలో రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ సైతం అటు మిల్లర్లకు ఇటు రైతులకు నష్టం జరుగకుండా అధికారులతో కలిసి నిబద్ధతతో, సమన్వయంతో పనిచేస్తున్నారు.

## గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ చేయూత

సౌమ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్న ఫౌండేషన్



ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :
ములుగు జిల్లా కేంద్రంలో పరికిరాల రవి కుమార్తె సౌమ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించింది. విషయం తెలుసుకున్న ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆదేశం మేరకు గండ్రకోట సుధీర్ యాదవ్ సేవా ఫౌండేషన్ సభ్యులు వెళ్లి సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో వారికి 50 కిలో బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ కుటుంబానికి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండ్రకోట శ్రీదేవి, సుధీర్ యాదవ్‌లు ఉన్నారని, తాము సైతం అండగా ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల వెంకటేష్, శ్రవణ్, సాదిక్, రాజు, అజ్మీర రాజు నాయక్, సతీష్, ప్రదీప్, అంజిత్, సంపత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పనులను ఆలస్యం చేయొద్దు..!

**-జాతర పనుల ప్రారంభంలో శ్రద్ధ పెట్టండి -జంపన్నవాగులో కూలిన స్నానఘట్టాల మరమ్మత్తులపై దృష్టి పెట్టండి -గిరిజన మ్యూజియం చుట్టూ మరమ్మత్తులు హంపి క్రియేటర్ పనులు -అంతర్గత రోడ్ల మరమ్మత్తులపై దృష్టి పెట్టాలని ఆదేశం -ప్లాస్టిక్ రహిత మేడారం అందరి బాధ్యత -ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో**





**మేడారం, ప్రభాతవార్త :**

భక్తుల రాక మొదలైందని, పనులు తొందరగా ప్రారంబించాలని రెండు రోజుల క్రితం సమీక్షలో మంత్రి ఆదేశించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్‌లు సూచించారు. మేడారంను సందర్శించి జాతర పరిసరాల్లో పర్యటించారు. మొదటగా జంపన్నవాగులో ఇరువైపులా కూలిన స్నానఘట్టాలను పరిశీలించారు. భక్తులు వాగులో స్నానాలు చేసేందుకు నల్లాల కింద స్నానాల కోసం ట్యాప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు చేపడితే బాగుంటుందన్నారు. జాతర దగ్గర పడుతుందని, పనులు ప్రారంభిస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వాగు పొడుగునా లక్షలాది మంది భక్తులు వాగులో స్నానాలు చేస్తారని, నీటిలో మునిగి దేవతలను యాది చేసుకుంటారని తెలిపారు.

**-గిరిజన మ్యూజియం చుట్టూ పనులు**

గిరిజన మ్యూజియం ఆవరణం చుట్టూ మట్టిని పోసి చదును చేయించండి .. అదేవిధంగా మ్యూజియంకు రంగులు వేయించడం, బొమ్మలకు రంగులు వేయడం, గిరిజన గూడెం గుడిసెలను కొత్తగా రూపుదిద్దుకునే విధంగా పనులు చేయించండి. ఈ పనులను ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. అన్ని శాఖల అధికారులతో పాటు మీరు చేపట్టిన పనులు కూడా తొందరగా పూర్తి అయ్యే విధంగా శ్రద్ధ పెట్టాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే



మీందే బాధ్యత అని అన్నారు.


**-గద్దెల చుట్టూ అంతర్గత రోడ్డు మరమ్మత్తు వెడల్పు పనులు**

జాతరలోని గద్దెల చుట్టూ గల అంతర్గత రోడ్లను మరమ్మత్తు పనులు తొందరగా ప్రారంభించాలన్నారు. గద్దెల ముందు గల రోడ్డును చిలకలగుట్ట వరకు గల సీసీ రోడ్డును వెడల్పు చేయాలన్నారు. అదేవిధంగా చిలకలగుట్ట చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడకు బొమ్మలను వేయించడం, పెన్షింగ్ పనులను పూర్తి చేయించాలన్నారు. ఏ మాత్రం ఆలస్యం చేసినా భక్తులకు ఆటంకంగా ఉంటుందన్నారు. ఎందుకంటే ఈ పనులే ముఖ్యమైనవి అయినందున మీ వంతు బాధ్యతగా రెండు, మూడు రోజుల్లో పనులు చేపట్టి తొందరగా పూర్తి చేయాలన్నారు. వారి వెంట ఏపీవో వసంతరావు, ఈఈ హేమలత, డీఈ రాజేందర్, డీఈ చందర్, డిప్యూటీ ఇంజనీర్ శివనారాయణ, మైనర్ ఇరిగేషన్ డీఈ సదయ్య, రాము, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

**-ప్లాస్టిక్ రహిత మేడారం అందరి బాధ్యత**

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే మహాజాతరను ప్లాస్టిక్ రహిత మేడారంగా చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐటిడిఏ పీవో అంకిత్ సూచించారు. ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, సమ్మక్క సారలమ్మ పూజారులు, వీళ్ళతో కలిసి సమీక్ష నిర్వహించారు. జాతర పరిసరాల్లో పెంచిన పచ్చని చెట్లను కాపాడడం జాతర పరిసరాల్లో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు పడవేయవద్దన్నారు. వీటి వాడకమే జాతరలో ఉండకూడదని, అధికారులు జాతరలో ఎలాగో పనుల కోసం పర్యటిస్తున్నారు. ప్రతి షాపు యజమానికి ప్లాస్టిక్ వాడవద్దని అవగాహన కల్పించాలని అన్నారు. వాడినట్లు అయితే వాటి వలన కలిగే అనర్థాలను సూచించాలన్నారు. నిర్లక్ష్యంగా వాడినట్లు అయితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. షాపుల కోసం అడవుల్లో చెట్లను నరకవద్దని, అటవీ శాఖ అధికారులే స్టాల్స్ ఏర్పాటు చేస్తే వాటిలో కొనుగోలు చేసుకోవాలన్నారు. భక్తులకు కావాల్సిన గుడ్డ సంచులను జాతరలో ఏర్పాటు చేసి వాటి వినియోగాన్ని తెలుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగం, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, నీటి పారుదల ఆర్ అండ్ బీ శాఖ, పంచాయతీరాజ్ శాఖ తదితరులు పాల్గొన్నారు.

# రైతు అవగాహన సదస్సుకు కేసముద్రం రైతులు



**కేసముద్రం, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ గ్రామంలో సేంద్రీయ వ్యవసాయంపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు కేసముద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో పలువురు రైతులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ డైరెక్టర్ సంకు శ్రీపాల్‌రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వలిగొండ ఉత్పత్తిదారుల సంస్థ వద్ద నిర్వహించిన అవగాహన సదస్సులో సేంద్రీయ వ్యవసాయం ద్వారా ఒనగూరే ప్రయోజనాల గురించి రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము ప్రేమ్‌కుమార్ వివరించారని తెలిపారు. గోమాతను, భూమాతను రక్షించే విధంగా రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులనే పాటించాలని సూచించినట్లు తెలిపారు. సిరి ధాన్యాల సాగును విస్తృతంగా చేపట్టాలని కోరారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా రైతులకు అందిస్తున్న సబ్సిడీలు పెంచాలని, ఉపాధిపథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చెల్లింపుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ సదస్సులో తీర్మానించినట్లు తెలిపారు. రైతు అవగాహన సదస్సుకు కేసముద్రం నుండి తనతో పాటు వేముల వెంకటేశ్వర్‌రెడ్డి, గండి శ్రీనివాస్, ఆకుల సుధాకర్, తోట నాగన్న, బండి శ్రీనివాస్, చాగంటి శ్రీనివాస్, బండి వెంకన్న, సంస్థ సిఇఓ సంతోష్‌లు తరలివెళ్లినట్లు శ్రీపాల్‌రెడ్డి తెలిపారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఊరేగింపుగా అయోధ్య రామయ్య అక్షంతలు



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

శ్రీరామ జన్మ భూమి అయోధ్య రామయ్య అక్షింతలు మరియు కరపత్రాలు మంగళవారం ఏటూరునాగారం చేరుకోవడంతో స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆర్ఎస్ఎస్ సంఘ్ సభ్యులు ఆయోధ్య రామయ్య అక్షింతలను ఊరేగింపుగా బస్టాండ్ నుండి రామలయానికి చేర్చి భద్రపరిచారు. నూతన సంవత్సరం 2024 జనవరి 22న అయోధ్యలో శ్రీ సీతారమచంద్రస్వామివారి మందిర పుణః ప్రతిష్ఠ జరగనుండటంతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు శ్రీ రాముని తలంబ్రాల పంపిణీని కేంద్ర ప్రభుత్వం తలపెట్టింది. జనవరి 1 నుండి 15వ తేదీ వరకు శ్రీరాముని అక్షింతలు ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యచరణ తలపెట్టారు. గ్రామాల్లోని ఆయా ఆలయాల కమిటీ సభ్యులు మరియు భక్తులు సమన్వంతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిష్టాపన రోజున ఇట్టి అక్షింతలను శ్రీరాముడి చిత్రపటం పైవేసుకొని అయోధ్య రామయ్య ఆశీర్వాదం పొందాలనేదే ఈ కార్యచరణ యొక్క ముఖ్యఉద్దేశం. ఈ కార్యక్రమంలో రామాలయ ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్ గౌడ్, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ తాడూరి రఘు, ఆర్ఎస్.ఎస్ సంఘ్ సభ్యులు పొదెం రవీంధర్, దామెర సమ్మయ్య, బొల్లం రజనీ కుమార్, ఇర్సవడ్ల వైకుంఠం, అర్చకులు సుదర్శనస్వామి, సూర్యనారాయణ శర్మ, రాజ్ కుమార్, ఉదయ్ చారి, భక్తులు కత్తెర శ్రీను, అలవాల శ్రీనివాస్, దీనబంధవ స్వామి, ఇర్లవడ్ల భిక్షపతి, సధానందం, శ్రీను, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలి

**ప్రభుత్వం మాలలకు పధవులలో ప్రాధాన్యత కల్పించాలి**
**ఎస్సీ, ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలి**
**మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్**

**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలి ప్రభుత్వం మాలలకు పధవులలో ప్రాధాన్యత కల్పించాలి ఎస్సీ, ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో మంగళవారం మాలమహానాడు సమావేశాన్ని మండల అధ్యక్షులు దాసరి తిరుపతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దళితుల భూములను హరితహారం, పల్లె ప్రకృతి బృహస్పతివనాలు, స్మశాన వాటికలు, క్రీడా మైదానాల పే రుతో బలవంతంగా లాక్కొన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళితులకు చెందిన భూములను దళితులకు ఇవ్వాలని దళితుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జక్ల ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివకుమార్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి వేల్పుల సమ్మక్క, రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాదగిరి, రాష్ట్ర నాయకులు పెయ్యాల సమ్మయ్య, ఉద్యోగుల సంఘంరాష్ట్ర నాయకులు గంపల నర్సయ్య, మండల తిరుపతి, రమేష్, చంద్రమౌళి, సదానందం, రామ్‌చందర్, సాత్విక్, నర్సయ్య, సంపత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో ఎన్నికలు సత్వరమే నిర్వహించాలి

*భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త*

సింగరేణిలో కార్మికుల సమస్యలు పరిష్కారం జరగాలంటే సత్వరమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐఎన్‌టియుసి బ్రాంచీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్‌లు డిమాండ్ చేయటం జరుగుతుందని అన్నారు. హైకోర్టు సైతం ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయగా ఐఎన్‌టి



యుసి స్వాగ తించిందని, కొన్ని యూని యన్‌లు ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో వాయిదా వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నా యని ఆరోపించారు. ఎన్నికల విషయంలో మొదటి నుండి డిమాండ్ చేస్తున్న ఐఎన్‌టియుసిపై బురద జల్లడం కోసం కొన్ని సంఘాలు పనిగట్టుకొని విషప్రచారం చేస్తున్నాయిని అన్నారు. సింగరేణి కార్మికుల కోసం ఐఎన్‌టియుసి ఇప్పటికే ఆరు గ్యారంటీలను ప్రకటించిందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోనేందుకు సిద్దంగా ఉన్నామని ప్రకటించారు. గని కార్మికులకు ఇన్‌కంటాక్స్ రద్దు, సొంత ఇంటి పథకంతో పాటు వడ్డీ లేకుండా రుణం వంటి అనేక హామీలను గెలిచిన అనం తరం నెరవేర్చటం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పసునూటి రాజేందర్, నాయకులు రత్నం సమ్మిరెడ్డి, మండల శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, ఆర్ సమ్మిరెడ్డి, నర్సింగరావు, కుమారస్వామి, రాం చందర్, కూతురు కుమారస్వామి, రాంబాబు, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏను కలసిన ఆసుపత్రి సూపరెండెంట్

*భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావును మంగళవారం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు వెంకటరత్నం, డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# నా విజయానికి సిపియం శ్రేణుల సహకారం తొడ్పడింది

### -సిపియం శ్రేణులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే మురళినాయక్

*మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నా విజయానికి సిపియం శ్రేణుల సహకారం ఎంతగానో తొడ్పడిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం సిపియం పార్టీ కార్యాలయానికి చేరుకొని ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విజయం ప్రజలకు అంకితమని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. నిత్యం మానుకోట నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని ఎర్రజెండా పోరాటాల వల్లే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాబోయే కాలంలో ఎర్రజెండా తనకు అండగా నిలువాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు న్యాయంగా పేదలకు అందేవిధంగా కృషిచేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే మురళినాయక్‌ను సిపియం శ్రేణులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపియం



జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, అలువాల వీరయ్య, మారుతినేని పాపారావు, సమ్మెట రాజమౌళి, రామ్మూర్తి, కుర్ర మహేష్, వెంకటేశ్వర్లు, తిలక్‌బాబు, సైదులు, రాజు, హేమనాయక్, శ్రీనివాస్‌రెడ్డి, యాకయ్య, భాగ్యమ్మ, ప్రమీల, వెంకన్న, తాజ్జు, బేగం, రమాదేవి, వెంకన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌ను కలసిన డియంహెచ్‌వో

*మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త*



మహబూబాబాద్‌జిల్లా అధనపు కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లెనిన్ వత్సాల్ టోప్పోను మంగళ వారం ఆయాన కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ.అంబరీష మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట డిపివో రుక్మద్దిన్ ఉన్నారు.

## ఓటుహక్కును నమోదు చేసుకోవాలి

*దుగ్గొండి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చుని మాస్టర్ ట్రైనర్స్ ఎంఎ అజీజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం బీఎల్‌వోలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారు ఓటు హక్కును నమోదు చేసుకొని ఓటును వినియోగించుకోవాలన్నారు. ఓట్లల్లో తప్పులు ఉంటే సవరణ చేసుకోవచ్చన్నారు. 2024 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఆర్‌ఐలు రాంబాబు, మల్లయ్య, సూపర్‌వైజర్లు, రాజ్‌కుమార్, పవన్‌కుమార్, బీఎల్‌వోలు సారంగం, మురళి, రంజిత్, శ్రీదేవి, గణేష్, యాకయ్య, అశోక్‌రెడ్డి, రాజు పాల్గొ న్నారు.

# అమలుకాని హామీలు ఇచ్చి పలాయనం చిత్తగించేలా కాంగ్రెస్‌పార్టీ..!

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*రఘునాథపల్లి, డిసెంబరు 19 ప్రభాతవార్త :*

అమలు కాని హామీలు ఇచ్చి పలాయనం చిత్తగించేలా కాంగ్రెస్ పార్టీ పనితీరు కనిపిస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జిల్లా పరిధిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాల పార్టీ విస్తృతస్థాయి సమావేశం కృతజ్ఞత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేస్తూ ఐదు సంవత్సరాలు అధికారంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. అధికారంలోకిరాగానే రెండులక్షల రుణమాఫీ చేస్తానని, మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు రూ.2500, గ్యాస్ సిలిండర్ రూ.500లకు ఇస్తామని అమలుచేయలేదన్నారు. కేవలం ఆర్‌టీసీ ప్రయాణం మాత్రమే అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి రైతులకు రైతుపండించిన వరిపంటకు ఐదువందలు ఇస్తానని చెప్పి చేయలేదని, ఆరోగ్యశ్రీ కింద వైద్యం ఖర్చులకు బీఆర్‌ఎస్‌పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే పదిలక్షలు పెంచామని కొత్తగా చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను



నెరవేర్చకుంటే ప్రజలే తిరుగబడుతారని దీనికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రతీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఆపత్కార సమయంలో డబ్బులకు ఆశపడకుండా అభిమానంతో సహాయం చేయాలని సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించుకునేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వారాల రమేష్‌యాదవ్, బస్వగాని శ్రీనివాస్, జడ్పీటీసీలు గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లం అజయ్, రాష్ట్రనాయకులు మారజోడు రాంబాబు, సెవెల్లి సంపత్, మాజీ ఎంపీపీ దాసరి అనిత, చెంచు రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది

*దుగ్గొండి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొ ందిస్తుందని ఆదర్శ వాణి చైర్మన్ నగన బోయిన రవి అన్నారు. మండల కేంద్రం ఆదర్శ వాణిలో మంగళవారం రబ్బీ ఆటలో జాతీయ స్థాయికి ఎంపికైన సుసన్నను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8, 9వ తేదిల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి రబ్బీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ఉపాధ్యా యులు శోభిరచారి, రవి, రమేష్, కార్తిక్, దేవేందర్, అంజద్, యాస్మిన్ తది తరులు పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాలను తనిఖీ చేసిన ఈడీఎం

*ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాలలోని మీ సేవా కేంద్రాలను జిల్లా ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సామాజి దేవేందర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా మీ సేవలో పలు రికార్డులను పరిశీలించారు. అంతే కాకుండా మీ సేవా కేంద్రాల వద్ద ప్రజలను సమస్యలపై ఆరా తీశారు. కాగా మండలంలో ఆధార్ నమోదు కేంద్రం లేక ముఖ్యంగా చిన్న పిల్లలు గర్భిణీ స్త్రీలు, వృద్ధులు చలిలో ఉదయాన్నే లేచి ప్రక్క మండలానికి పరుగెత్తుతున్నారు. ఆధార్ సేవలు అందడం లేదని వాపోయారు. ఆధార్ లేక నానా అవస్థలు పడుతున్నామని పలువురు ఈడీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఈడీఎం మండలంలో త్వరలోనే ఆధార్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను మీ సేవా కేంద్రాల నిర్వహణకు ఎప్పటికప్పుడు పారదర్శకంగా త్వరితగతిన చేసి ప్రజలకు సహకరించాలని ఆదేశించారు. ఆయన వెంట టిఎస్‌టిసి డిస్ట్రిక్ట్ మేనేజర్ పోలోజు విజయ్, మీసేవ నిర్వాహకులు చిట్యాల రోజు, చిడెం సాయి ప్రకాశ్, చిట్యాల చక్రి ఉన్నారు.



# పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి పెట్టాలి

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*

పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషాతో కలిసి కూడా మున్సిపల్ రెవిన్యూ, స్మార్ట్ సిటి పథకాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కూడా జీడబ్ల్యూఎంసి ఆధ్వర్యంలో స్మార్ట్‌సిటీ, జనరల్ ఫండ్ తదితర పథకాల క్రింద కొనసాగుతున్న చేపట్టబోయే



అభివృద్ధి పనులపై సమీక్షించి ఆయా పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదే శించారు. ఈ సందర్భంగా ఆయన కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు, పురుగోతి, భద్రకాళి మాడవీధుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొని ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ సమావేశంలో కూడా ప్రాజెక్టు అధికారి అజిత్‌రెడ్డి, భీమ్రావు, సెక్రటరి మురళి, జీడబ్ల్యూఎంసి ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణారావు, సిటి ప్లానర్ వెంకన్న, ఆర్డీవో రమేష్, స్మార్ట్ సిటీ పీఎంఆ ఆనంద్‌ఓలేటి, రెవిన్యూ పోలీస్ మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బల్దియాలో యథేచ్ఛగా వసూళ్ల దందా

**కార్మికులను వదలని కొందరు జవాన్లు**

**నగరంలో పడకేసిన పారిశుధ్యం**

**కోతులు, కుక్కలతో నగరవాసులు బెంబేలు**

**విచారణ పేరుతో ముఖ్య అధికారి మౌనం**

**అవినీతి ప్రక్షాళనలో బల్దియా బాస్‌బిజీ**

*ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల వెలుగులోకి వచ్చిన ఫోర్జరీ సంతకాల కోట్లలో కుంభకోణం, సర్కిల్ 1లోని కార్పొరేషన్‌కు సంబంధించిన వ్యాపార సముదాయాల టెండర్లకు నోచుకోకపోవడం, ముఖ్యంగా టెండర్లు ముగిసిన కూడా వాటి అద్దెల చెల్లింపు విషయంలో అంతు చిక్కని రహస్యం, తేలని శానిటేషన్ పారిశుధ్య కార్మికుల లెక్కలు, కొంతమంది శానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు కార్మికుల వేతనాలపై వసూళ్లు, అలాగే బల్దియాలో వాహనాల పెట్రోలు, డీజిల్ వాడకంలో అవకతవకలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఆరోపణలు ఉన్నాయి. ప్రజారోగ్య విభాగం








పౌరసేవల విభాగంలో 66 డివిజన్లలోని కొంతమంది సిబ్బంది విధులకు ఒకరి బదులుగా మరొకరు విధులు నిర్వహిస్తున్న కొంతమంది విధులకు హాజరు కాకపోయినా టైంకు జీతం మాత్రం తీసుకుంటున్నారనే విషయంలో చాలా కాలంగా సందిగ్ధం నెలకొంది. కొంతమంది అధికారులు సిబ్బందిపై చాలా కాలంగా అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ ఉన్నతాధికారులు వీరిపై విచారణ పేరిట కాలం గడుపుతున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇటీవల వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలోని 2023 24 ఆర్థిక సంవత్సరం ట్రేడ్ లైసెన్స్ వ్యాపార అనుమతుల రుసుం పేరిట కొంతమంది సిబ్బంది అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు వచ్చాయి. దీంతోపాటు రోడ్లపై వ్యాపార అనుతులు లేని చిరు వ్యాపారాల నుంచి 500 నుంచి 1000 రూపాయల వరకు వసూలు చేసినట్లుగా బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయి. నగరంలోని 66 డివిజన్‌లోని సుమారు 31,483 వ్యాపార సముదాయాలకు అనుమతులు ఉండగా వారి నుంచి 2023 24 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.9.67 కోట్ల రుసుం వసూలు లక్ష్యంగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు రూ.2.51 కోట్లు మాత్రమే వసూలు కావడంతో జనవరి మొదటి వారం వరకు బకాయిల వసూలు చేయాలని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించినట్లు సమాచారం. ట్రై సిటీలోని కాజీపేట, వరంగల్ ఎంజిఎం, గోపాలస్వామి గుడి, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, జెపిరోడ్డు, వరంగల్ చౌరస్తా, హెడ్ పోస్టాఫీసు, స్టేషన్‌రోడ్డు, అండర్ బ్రిడ్జి, బట్టల బజార్, పాపయ్య పేట్, చమన్ సెంటర్ల వద్ద చిరు వ్యాపారుల నుంచి ప్లాస్టిక్ నిరోధక టీం పేరుతో సుమారు



రూ.500 చొప్పున మామూళ్లు వసూలు చేసినట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా పారిశుధ్య కార్మికులు చెత్త తీసుకెళ్లేందుకు నెట్టుడు బండ్లు సరిగా లేవని, ఉన్న వాటికి కనీసం మరమ్మతులు కూడా చేయించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలపై ముఖ్య ఆరోగ్యాధికారి దృష్టి సారించి ప్రజలకు, పారిశుధ్య కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**నగరంలో కోతులు, కుక్కల బెడద**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పౌరసేవలు, ప్రజారోగ్య విభాగంపై ఇన్వార్డులో గాని, ప్రజావాణిలోని ప్రజలు ఫిర్యాదులు చేసిన అధికారులు, సిబ్బంది స్పదించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో వీధి కుక్కలు, కోతుల గుంపులు, గుంపులుగా ఏర్పడి వ్యాపార సముదాయాలు, నివాస గృహాలపై ముప్పేట దాడి చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీటితో వేగలేక పోతున్న నగర వాసులు గత కొన్ని నెలలుగా



సమస్య తీవ్రం అవడంతో బల్దియా టోల్ ఫ్రీ సెంటర్‌కు ఎక్కవ సంఖ్యలో ఫిర్యాదు వస్తున్నాయి. నగరంలో ఎక్కడో చోట వీధి కుక్కల దాడిలో పిల్లల నుంచి పెద్దల వరకు గాయాల పాలవుతున్నారు. గతంలో కూడా అభం, శుభం తెలియని పిల్లలు వీధి కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గతంలో ఎక్కడూ లేని విధంగా కోతులు నగరంలో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. శ్రీనివాస కాలనీ, అడ్వకేట్ కాలనీ, న్యూశాంపేట, కుమార్ పెల్లి కొత్తూరు జెండా, వడ్డేపల్లి టీచర్స్ కాలనీ, ప్రశాంత్ నగర్, వరంగల్ ప్రాంతంలో కాశిబుగ్గ, దేశాయిపేట, కొత్తవాడ, పిన్నవారి వీధి, గిర్మాజీ పేట, శివనగర్, ఉర్సు, మండి బజార్, ఎల్బీనగరన, నర్సంపేట రోడ్డు, కరీమాబాద్, రంగశాయిపేట, తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన అధికారి మాత్రం వీధి కుక్కలు, కోతులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దించామని వీటి సమస్య ఎక్కువగా ఉన్న కాలనీపై దృష్టి సారించి కోతులు, వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## గురుకులాల్లో 5వ తరగతికి ప్రవేశాలు

*ఇనుగుర్తి,డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఎస్సీ,ఎస్టీ,బిసి గురుకుల పాఠశాలలో 2024 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతికి ప్రవేశాలను మంగళవారం నుండి ప్రారంభమైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బాగ్యం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఈ అవకాశాన్ని తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.







## కార్మిల్ బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త- సుబేదారి:*



కాజీపేటలోని 61వ డివిజన్ కార్మిల్ బాప్టిస్ట్ చర్చ్‌లో ఫాస్టర్ నల్ల డేవిడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పాస్టర్ నల్లా డేవిడ్, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు

*జనగామ, డిసెంబరు 19 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకు నూతనంగా విచ్చేసిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మార్ పింకేష్‌కుమార్‌ను పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంగళవారం జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్యలు అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాకప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- అదనపు కలెక్టర్‌ను కలిసిన బీజేపీ నాయకులు..:**

జనగామ జిల్లాకు నూతనంగా విచ్చేసిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మార్ పింకేష్‌కుమార్‌ను జనగామ బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

## ఎంపీటీసీ సక్కుబాయిని పరామర్శించిన టీపీసీసీ అధికార ప్రతినిధి రాజిరెడ్డి

*బచ్చన్నపేట, డిసెంబరు 19 ప్రభాతవార్త :*



మండలం లోని పడమ టికేశ్వాపూర్ ఎంపీటీసీ సభ్యు రాలు సక్కుబాయి ఇటీవల గుండెపోటుకు గురై హైదరా బాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందు తుంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి ఆమెను పరామర్శించారు. ఆమె త్వరగా కోలు కోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆమె ఆరోగ్యం విషయమై ఆమెకుమారుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డిని ఆయన అడిగి తెలుసుకున్నారు.

జనగామ వార్త

# మొక్కుబడిగా మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

*తరిగొప్పుల, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :* తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక రైతువేదిక భవనంలో ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన జనరల్ బాడీ సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య, ఆరోగ్య, రవాణా, విద్య, వ్యవసాయ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖల మండల అధికారులు ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రగతి నివేదికను సమావేశంలో చదివి వినిపించారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్ల జాబితాలో చిరునామా, పేరు, చేర్పు మార్పుల కారణాలతో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తాయి. ఎన్నికల సంఘం ఆదేశాలు ఉన్నా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా 18సంవత్సరాలు నిండిన యువతీ యువకుల




ఓటరు నమోదుపై చర్చ జరపాల్సి ఉండగా సంబంధిత అధికారులు సభకు హాజరు కాకపోవడం గమనార్హం. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై సభ దృష్టికి తీసుకరావాల్సిన ప్రజాప్రతినిధుల గైర్హాజరుతో సభ మొక్కుబడిగా జరిగింది. ఎంపీపీ హరిత సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ కరోనా కొత్త వేరియంట్ విజృంభిస్తున్న తరుణంలో మండల వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో ఆలం, సర్పంచ్‌లు తిరుపతినాయక్, రవీందరన, వీరమ్మ, అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

*బచ్చన్నపేట, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :*



మండలంలోని బండనాగారం, లక్ష్మాపూర్ గ్రామాల్లో మరణించిన పలువురు కుటుంబాలను మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో మరణించిన వారి చిత్రపటాలకు పూలువల్లి నివాళులర్పించారు. బండనాగారంలో రిటైర్డ్ డీఈ కొప్పురవు క్రిష్టారెడ్డి మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలువల్లి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీఈగా క్రిష్టారెడ్డి ప్రజలకు అందించిన సేవలను పల్లాకు ఆయన కుటుంబ సభ్యులు గుర్తుచేశారు. అదేవిధంగా లక్ష్మాపూర్‌లో రేషన్‌డీలర్ రాజేష్‌ఖాన్న తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పల్లా పరామర్శించారు. ఈసందర్భంగా వారి పిల్లల చదువు భాగోగులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇర్రి రమణారెడ్డి, బచ్చన్నపేట, బండనాగారం సర్పంచ్‌లు వడ్డేపల్లి మల్లారెడ్డి, శివరాత్రి కవిత రాజనర్సు, నాయకులు షబ్బీర్, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజనర్సు, నవ్యనర్సి రెడ్డి, ప్రభాకర్, సిద్దిరాంరెడ్డి, కనకయ్య, జనార్దన్, రవి, అనిల్, భాస్కర్, రాజు, నర్సయ్య, నర్సింహులు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి దివ్యాంగ సంఘం సహాయం

*పాలకుర్తి, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన మద్దికుంట్ల చంద్రయ్య మరణించగా ఆయన కుటుంబ సభ్యులను దివ్యాంగ సంఘం మండల అధ్యక్షుడు స్వామిని మంగళవారం దయన్న దివ్యాంగుల సంఘం నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా 50కేజీల బియ్యం అందచేశారు. కాగా, స్వామి కుటుంబానికి సాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో దయన్న దివ్యాంగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రావుల సత్యనారాయణ, జిల్లా నాయకుడు దిండిగాల వెంకన్న, నియోజకవర్గ అధ్యక్షుడు షీల అంజయ్య, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజుల మధు, నర్ర సోమన్న, శివరాత్రి వెంకటేశ్, శివరాత్రి స్వర్ణ, గాధరి శోభ, గండికోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల పార్టీ నాయకులు

*నర్సింహులపేట, డిసెంబర్ 19, (ప్రభాతవార్త)*

డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్‌నాయక్‌ను మండలంలోని పెద్దనాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హైద్రాబాద్‌లో ఎమ్మెల్యేకు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేసి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రఫీ,రామకృష్ణ,వాసు,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ పీడీని సస్పెండ్ చేయాలి

*జూలూరుపాడు, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త):*



జూలూరుపాడు హైస్కూల్ పనిచేస్తున్న పీడీని సస్పెండ్ చేయాలని వామపక్ష విద్యార్థి యువజన మహిళా సంఘాలు మంగళవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు గర్లపాటి పవన్‌కుమార్, గుగులోత్ వంశీలు మాట్లాడుతూ... స్థానిక హైస్కూల్‌లో పీడీగా విధులు నిర్వహిస్తున్న అరుణ కుమారి శుక్రవారం మధ్యాహ్నం పూట తన కారును నలుగురు విద్యార్థులతో కడిగించుకోవడం జరిగిందని, విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయించుకోవడం సరైందికాదని అన్నారు. గతంలోనూ విద్యార్థులతో అనేక వ్యక్తిగత పనులు చేయించుకోవడం జరిగిందని అన్నారు. వెంటనే పీడీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడ అభిమిత్ర, చాంద్‌పాషా, ఆనగంటి లక్ష్మీ, లక్కినేని అపర్ణ, జ్యోతిలు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు

*పాల్వంచ, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త):*



కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో కేటీపీఎస్‌లోని క్రిస్టియన్ ఎంప్లాయిస్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడకలను నిర్వహించారు. బ్రదర్ అభిషేక్ ముఖ్య వక్తగా పాల్గొని పండుగ విశిష్టతను వివరించారు. సీఈతో పాటు ఎస్ఈలు సత్యనారాయణ, కృష్ణ, రామారావు, వరప్రసాద్‌లు పాల్గొన్నారు. సీఈ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ... క్రిస్మస్ పర్వదినం, దాని ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏవో జార్జి, సీఈ గీతా విజయలక్ష్మీ, ఏడీఈలు సర్వశ్రీ నాగయ్య, అనిల్‌కుమార్, సుధారాణి, యశోద, శిరీష, ఏఈలు సైమన్, రమాప్రసన్న, శ్రీవాణి, ప్రసన్న, ప్రజ్ఞ, ఉష తదితరులు పాల్గొన్నారు.

## నిధులు దుర్వినియోగమయ్యాయి : సర్పంచ్

*ములకలపల్లి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త) :*

మండల పరిధిలోని రాజాపురంలో 45 ఇంకుడు గుంతలు తీసుకున్న గుత్తేదారుడు వాటిని పూర్తిచేయకుండా రూ.90వేలు దుర్వినియోగం చేసినట్లు సర్పంచ్ గడ్డం భవానీ ఆరోపించారు. మంగళవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆ గుత్తేదారునికి మొదటి నుంచి పనులు అప్పగించవద్దని సర్పంచ్‌గా చెబుతున్నా రాజకీయ అండదండలతో పనులు చేస్తానని తీసుకుని ప్రజల నుంచి కూడా కొంత డబ్బు వసూలు చేసి వాటిని పూర్తిచేయలేదని ఆరోపించారు. ఈ మేరకు ఎంపీడీవోకు ఫిర్యాదు చేయగా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని సర్పంచ్ తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఎంపీటీసీలు

*ములకలపల్లి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త) :*



మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ఎంపీటీసీల బృందం మంగళవారం ఘనంగా సత్కరించింది. ఎంపీపీ మట్ల నాగమణి, వైస్ ఎంపీపీ కొడుమూరి పుల్లారావు, కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, ఎంపీటీసీలు మడకం విజయ, సున్నం సునీత, కొర్రి భద్రం, తాటి తులసి, శెనగపాటి మెహరామణిలు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాకప్పి ఘనంగా జారెను సత్కరించారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే జారె

*ములకలపల్లి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త) :*



ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా అధికారులు ప్రజాప్రతినిధులతో పనులు చేయించాలని, ఉద్యోగులకు విధుల్లో ఇబ్బందులుంటే తనకు తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్, ఎంపీడీవో, ఎస్సైలతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కొత్త బొగ్గుగనులను సాధిస్తాం: బీఎంఎస్

*కొత్తగూడెం, డిసెంబర్ 19 - (ప్రభాతవార్త):*

సింగరేణిలో కొత్త బొగ్గుగనులను సాధిస్తామని, సింగరేణి ఆస్పత్రులను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా ఆధునీకరిస్తామని, సింగరేణిలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తామని బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. కాగడ గుర్తుపై ఓటు వేసి బీఎంఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఎంఎస్ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పీకేవోసీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాధవ్ నాయక్, పవన్‌కుమార్, కిషన్, మల్లికార్జున్, రంజిత్, నరేష్, యోగి రవీందర్, రాంబాబు, నర్సింగరావు, మూర్తి పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

# 34వ మహా అన్నదానంలో 50వ పెళ్లిరోజు వేడుకలు

నర్సంపేట. డిసెంబర్ 19, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణం యందు మంగళవారం శ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం లో వ్యవస్థాపక చైర్మన్ ఉత్తమ సేవా అవార్డు గ్రహీత శింగిరికొండ ఆండలమ్మ కీర్తిశేషులు రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ రజినీ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 34 మహా అన్నదానం దాతలుగా వజినేపల్లి వెంకటేశ్వర్లు శారద గుప్తా దంపతుల 50వ సంవత్సరపు పెళ్లి రోజు సందర్భంగా, శింగిరికొండ సత్యప్రసాద్ అరుణాదేవి నికిత నిహారిక, గుడికందుల వినయ్ చందన హయాన్సు, బండారి నిఖిత సాయి తల్లి శ్రీదేవి,సిద్దార్థ నితిన్ నాయక్ నితిన్ రాధాకృష్ణ కేరళ వాస్తవ్యులు పెళ్లిరోజు జన్మదిన వేడుకలలో చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీక రించగా గర్భగుడిలో మూలవిరాట్టు స్వామివారికి నిత్య అర్చకులు తివారిల పూజ నిర్వహణలో అభిషేకాలు జరపగా స్వామివారి నైవేద్యం శిరస్సు పై ధరించి పడిమెట్లు ముందు ఆవరణలో మాలదార స్వాముల శరణు ఘోష కీర్తనలతో అన్నం పరబ్రహ్మ స్వరూపంగా చైర్మన్ ఓం సహనా వత్తు శ్లోకంతో పూర్తి చేయగా అన్న దానం మాలదార స్వాములు భక్తులు స్వీకరిం చారు.చైర్మన్ మాట్లాడుతూ డిసెంబర్ 23, 25లో ఉదయం 10 గంటలకి జరిగే దివ్య పడ పూజకు మాలదార స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ 26 27 28 29 రోజులలో జరిగే మన ఊరు బొడ్రాయిగా శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం నర్సంపేట ద్వితీయ మహా కుంభాభిషేకానికి గ్రామా తండాల నుండి నర్సంపేట డివిజన్ మరియు జిల్లాల రాష్ట్రాల దేశాల వ్యాప్తంగా వస్తున్న భక్తులకు స్వాగతిస్తూ 1251 రూపాయి రుసుముగా చెల్లించి రాగి కలశం వస్త్రాలు నైవేద్యం



స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.12 సంవత్సరాలకు వచ్చే ఈ యొక్క మహా కుంభవిషకాన్ని భక్తులు అందరూ వినియోగించుకొని స్వామి వారికి పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు గుప్తా, మల్యాల రాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్లపుస్తకంలో చోటు దక్కించుకోవడం అభినందనీయం

నర్సంపేట డిసెంబర్ 19, ప్రభాతవార్త
తన ప్రతిభను కనబర్చి ఓ విద్యార్థిని రాసిన గేయం ఆంగ్లపుస్తకంలో ప్రచురితం కావడం అభి నందనీయమని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రాంరాజ్ అన్నారు. మంగళవారం బీకాం కంప్యూటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న ముస్కాన్ అనే విద్యార్థి ఆంగ్లంలో రాసిన ఐ



విష్ అనే పొయం ఫ్లూయేడ్ బై వర్డ్స్ అనే పుస్తకంలో 166వ పేజీలో ప్రచురిత మైంది. ముస్కాన్ ఈ పొ యంలో తన అంతరంగాన్ని ఆవిష్కరించింది. వర్తమా నానికి భవిష్యత్తుకు సంబం ధించిన అనేకమైన అత్యుత్తమైన మాటలు రాసి తన ప్రతిభను చాటుకొని ఆంగ్లపుస్తకంలో ఒక పేజీని చోటు దక్కించు కుంది. చిన్న వయస్సులోనే సాహిత్యంలో ప్రతిభ కనబరిచిన ముస్కాన్ ఈ సాహిత్యాభిరుచిని ఇంకా కొనసాగించి గొప్ప పేరు తెచుకోవాలని కొని యా డారు. ఈ కార్య క్రమంలో కళాశాల ఆంగ్ల ఉపాన్యా ̃కులు కందికొండ సురేష్., బిక్షపతి, తదితర అధ్యాప ̃కులు పాల్గొన్నారు.

# పేద గిరిజనులకు దుప్పట్ల పంపిణి



చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
మండలంలోని రాజీవ్‌నగర్ గ్రామశివారు భగవాన్ తండాలో పేద గిరిజనులకు మంగళ వారం దుప్పట్ల పంపిణి చేపట్టారు. సూరిపల్లి గ్రామానికి చెందిన పల్లెపోతుల లక్ష్మీనర్సయ్య అనే దాత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు పేదలకు తనవంతు సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగానే చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని దాత లక్ష్మీనర్సయ్య పేద వృద్దులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. తండాలోని నిరుపేదలకు చెన్నారావుపేట నూతన ఎస్ఐ శ్రీనివాస్ చేతుల మీదుగా గిరిజనులకు దుప్పట్ల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ లక్ష్మీనర్సయ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తోటి వారికి సేవ చేయడం ఎంతో మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన ముస్లిం సోదరులు



నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
పసివుద్దిన్ దర్గాలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా పూల చదర్ వేయించి మొక్కలు చెల్లించుకున్న మీర్ మసూద్‌బేగ్, ఆయుబ్‌ఖాన్, డిష్‌బాబా, షేక్ జావిద్, కుల పెద్దలు అనంతరం ఘనంగా సన్మానించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ కొబ్బరికాయల సాంబయ్య, నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి నాడెం నాగేశ్వర్‌రావు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పాఖాల మహిళా బ్యాంకు పాలకవర్గం



నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
నర్సంపేట ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన దొంతి మాధవరెడ్డిని పాకాల మహిళా బ్యాంక్ పాలకవర్గం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పాఖాల మహిళా బ్యాంక్ ఆర్థిక పురోగతిని దిశగా దూసుకుపోతున్నందున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంకు కార్యదర్శి ఇమ్మడి పద్మ, పాలకవర్గం సభ్యులు గొర్రె రాధ, వనజ కీసరి విజయ, అకౌంటెంట్ రజితతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని హన్మ కొండలోని తన నివాసంలో పాఖాల హౌజింగ్ సొసైటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు పోడేటి అశోక్, ప్రధాన కార్యదర్శి బొందలపాటి రాంకిరణ్, ఉపాధ్యక్షులు రడం శ్రీనివాస్, కోశాధికారి కుండె సురేష్, కార్యవర్గ సభ్యులు మేరుగు మోహన్, అమ్మ రాజు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి ఎంఇవో రత్నమాల తెలిపారు. మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాలలో మహిళా ఏఎన్ఎం ఒక పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఇందుకు ఇంటర్ విద్యా అర్హతతో పాటు ఏఎన్ఎం ట్రేనింగ్ పూర్తి చేసి 18 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగిన ఇదే మండలానికి చెందిన మహిళా అభ్యర్థినిలు అర్హులు అన్నారు. తాత్కాలిక పద్దతిలో నియమించే ఈ పోస్టుకు ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కొరకు 9705606134 అలాగే 7702093233 నెంబర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గురిజాల గ్రామ సమీపంలో మంగళవారం తెల్లవారు జామున వాహనాల తనిఖీ చేయడం జరిగిందన్నారు. అశోక్‌లేల్యాండ్ మనీ ట్రక్కులో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. వరంగల్‌కు చెందిన ఆవుల నాగరాజు అనే వ్యక్తి 25 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యుడైన నాగరాజుపై కేసు నమోదు చేయడం జరిగిందని అట్టి బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు.

## ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోవాలి

కేసముద్రం, డిసెంబర్ 19, ప్రభాతవార్త
గురుకులాల్లో ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు నిర్వహించనున్న సాధారణ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోవాలని కేసముద్రం సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి.భాగ్యం కోరారు. రాష్ట్రంలోని ఎస్సీ, బిసి, ఎస్టీ గురుకులాల్లో ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలు రాసేందుకు ప్రస్తుతం నాల్గవ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19 నుండే ప్రారంభమైన ప్రవేశ పరీక్షల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జనవరి 6 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని 4వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నేడు బిఎంఎస్ సమావేశం

*భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త*

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) భూపాలపల్లి బ్రాంచీ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించటం జరుగుతుందని ఆ సంఘం బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో సాయంత్రం 4 గంటలకు జరిగే సమావేశంకు జాతీయ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, జేబీసీసీఐ మెంబర్ కొత్తకాపు లక్ష్మారెడ్డి, సీపీఆర్ఎంఎస్ మెంబర్ పి మాదవ్‌నాయక్, సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అద్యక్షులు యాదగిరి సత్తయ్య, కార్యదర్శి మండ రమాకాంత్, జాతీయ కార్యవర్గ సభ్యులు పులి రాజారెడ్డి హాజరు అవుతున్నందున బిఎంఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఉత్సాహంగా సాగిన అథ్లెటిక్స్ పోటీలు

*భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో మంగళవారం ఎంపిక పోటీలు ఉత్సాహంగా భరితంగా జరిగాయి. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఎంపిక పోటీలను ఎస్ఐ శ్రావన్‌కుమార్ ప్రారంభించగా జిల్లా నలుమూలలకు చెందిన 300 మంది క్రీడాకారులు హాజరయ్యారు. షాట్‌పుట్, జావలిన్‌త్రో, రన్నింగ్, లాంగ్‌జంప్, క్రాస్‌కంట్రీ పోటీలను నిర్వహించి అత్యదిక ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. గుజరాత్‌లో జనవరిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అద్యక్షులు పొక్కూరి చిన్న రాజయ్య, జాయింట్ సెక్రటరీ సారంగపాణి, బండి ప్రసాద్, వీరన్న, పూర్ణిమ, రవికుమార్, జితేందర్‌నాయక్, రవీందర్, నిరంజన్‌రెడ్డి, రాజేశ్వర్, సృజన పాల్గొన్నారు.

## సీఐటియు యూనియన్‌ను గెలిపించాలి

*భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త*

సింగరేణిలో ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటియును గెలిపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర కార్యదర్శి జి వెంకటేష్ కార్మికులను కోరారు. మంగళవారం కేటికే 6వ గని వద్ద బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచారంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పోరాటం చేస్తున్న సీఐటియు ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన 29 వేల కోట్లను పోరాడి సాధిస్తామని, సింగరేణి కార్మిక కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్లను అందించటం కోసం కృషి చేస్తామన్నారు. కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు. కోలిండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు వేతనాలు, అలవెన్స్‌లు అందేలా కృషి జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకుల తొగిరి శ్రీనివాస్, రాజేందర్, మహేందర్, శంకర్‌ప్రసాద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక హక్కుల సాధనకు నిరంతర పోరాటం

**కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్**

*భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త*



సింగరేణి కార్మికుల హక్కుల సాధనకు నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఏఐటియుసి కనుక ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసిని గెలిపిస్తే సింగరేణికి భవిష్యత్ ఉంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గనిలో ఫిట్ కార్యదర్శి ఎల్ శంకర్ అద్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో రాజ్‌కుమార్ మాట్లాడారు. సింగరేణిలో నూతన గనుల రానందున రాబోవు రోజుల్లో సింగరేణిలో పనిచేస్తున్న యువ కార్మికుల భవిష్యత్ అందకారంగా ఉంటుందని అన్నారు. సింగరేణిలో ప్రవేటీకరణను ప్రోత్సహిస్తూ కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రవేటీకరణ మూలంగా కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి ఏరియాల్లో అనేక గనులను మూసివేసే పరిస్థితి నెలకొందని, రాబోయే రోజులలో ఏఐటియుసి ఆద్వర్యంలో నూతన గనుల కోసం మెనిఫేస్టోను పెట్టడం జరిగిందని, ప్రభుత్వ మెడలు వంచి సాధించుకుంటామని అన్నారు. ఏఐటియుసిని గెలిపిస్తే కార్మికులకు సొంతింటి పథంకంతో పాటు బొగ్గు వెలికితీసే పనులను సింగరేణి కార్మికులకు అప్పగించుటకు పోరాటం చేస్తామని వెల్లడించారు. ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిపించాలని రాజ్‌కుమార్ కోరారు. నాయకులు ఎం విజేందర్, మాతంగి రాంచందర్, తోట రాంచందర్, రవికుమార్, చంద్రమౌళి, కృష్ణమూర్తి, కుడుదుల వెంకటేష్, పి కృష్ణ, ఎండి రఫీ, దేవయ్య, ఎస్ శ్రీనివాస్, ఎం లింగయ్య, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల హామీలు నెరవేర్చుతాం

**-ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వ పాలన**

**-పథకాల పేరుతో డబ్బులు వసూళ్లు చేస్తే ప్రజా భవన్ గుమ్మ తాకనివ్వను**

**-ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇళ్లు కట్టిస్తాం**

**-మణుగూరు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :*



ప్రజలు మెచ్చేలా, నచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉంటుందని, ఆరు నూరైన 6 గ్యారంటీల హామీని అమలు చేస్తామని ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు తహసీల్ధార్ కార్యాలయ ఆవరణలో 36 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వ పాలన ఉంటుందని ప్రజా భవన్ నుండే సంక్షేమ పాలన అందజేస్తామని అన్నారు. మణుగూరులో త్వరలోనే ప్రజాభవన్ ప్రారంభిస్తామని అన్నారు. మీ కుటుంబంలో సభ్యుడిగా ఉంటూ ప్రజల్లో శభాష్ అనిపించుకునేలా పని చేస్తానని అన్నారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. పినపాక నియోజకవర్గంలో దొంగలకు, భూకబ్జాకోరులకు, భూ సెటిల్మెంట్ చేసే వారికి ప్రజలు తగిన బుద్ది చెప్పారని, ఇంతకు మందు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును సెటిల్మెంట్ అడ్డాగా మార్చారని ఇప్పుడు ప్రజా భవన్‌గా ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ నుండి ప్రజలకు సంక్షేమ పాలన ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ సారథ్యంలో నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తానని అన్నారు. తన గెలుపు కోసం కష్టపడి పని చేసిన వారిని, చేయని వాళ్లను గుర్తు పెట్టుకుంటాని అన్నారు. తన కోసం కష్టపడి పని చేసిన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా ధరఖాస్తు రూపంలో తనకు ఇవ్వాలన్నారు. పథకాల పేరుతో డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని వారిని ప్రజా భవన్ గుమ్మం తాకనివ్వనని అన్నారు. అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన ప్రజలను, పార్టీ కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ప్రధానంగా సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత ఉంటుందని అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు అయ్యేలా ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ 6 గ్యారంటీల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పినపాక నియోజకవర్గంలో భూ సెటిల్మెంట్లు, కబ్జాలు, దోపిడిలు ఉండవని అలాంటి చర్యలు జరగనివ్వనని అన్నారు. ఇప్పటికే ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్ర్యాలు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరు చిరునవ్వుతో ఉండాలనేదే లక్ష్యం అని అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్ధార్ రాఘవరెడ్డి, సర్పంచులు బచ్చల భారతి, తాటి సావిత్రి, ఉప సర్పంచు తరుణ్‌రెడ్డి, బాజీ, కనకయ్య, వెంకట్రావ్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు, కామిశెట్టి రామారావు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వ ఉద్యోగాలను పోగోట్టిన చరిత్ర జాతీయ సంఘాలదే

**హక్కులను సాధించింది టీబీజీకేఎస్**

*భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త*



సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలను పోగోట్టిన జాతీయ సంఘాలకు కార్మికులకు ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో కార్మికులు సాధించుకున్న వారసత్వ ఉద్యోగాలను యాజమాన్యంకు జాతీయ సంఘాలు తాకట్టు పెట్టగా కేసీఆర్ ఆదేశాలతో తండ్రీకొడుకుల ఉద్యోగాలను తిరిగి అమలు చేయించటం జరిగిందని, పోయిన హక్కులను టీబీజీకేఎస్ తీసుకురావటం జరిగిందని అన్నారు. సింగరేణిలో టీబీజీకేఎస్ హయాంలో ఇప్పటి వరకు 60 వరకు హక్కులను కాపాడటం జరిగిందని, కార్మికుల ఓట్లను అడిగే హక్కు కేవలం టీబీజీకేఎస్‌కు దక్కుతుందని అన్నారు. ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపిం చాలని కోరారు. నాయకులు చల్ల జక్కి రెడ్డి, సమ్మి రెడ్డి, నరేష్‌నేత, శశిగౌడ్, సురేష్, బోగం నరేందర్, గడిపె చక్రపాణి, సురేష్, కుమారస్వామి, కిరణ్, సంపత్‌గౌడ్, వెంకటరాజం, మాకోటి ఓదెలు, బోయకుమార్, సర్వోత్తంరెడ్డి, దేవరకొండ మదు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి

## -బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



*గార్ల, డిసెంబర్19 ప్రభాతవార్త:*
ఉన్నత చదువు చదివి ఉద్యోగం రావడంలేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న గిరిజన నిరుద్యోగి భూక్య వినయ్ కుటుంబానికి 50లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని బహుజన సమాజ్‌పార్టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల ఉద్యోగం రావడం లేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న మండల పరిధి ఎర్రమట్టి తండాలోని మృతుడి కుటుంబాన్ని మంగళవారం పార్టి ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్నతో కలిసి పార్టి ఆద్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈసందర్బంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. మృతుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడమే కాక కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబాలు తమపిల్లలు మంచి ఉద్యోగాలు పొందాలని భవిష్యత్‌ను ఆలోచించి కష్టపడి అప్పుసప్పో చేసి ఉన్నత చదువులు చదివించి, ఉద్యోగాల కోసం కోచింగ్‌ల కోసం వేలరూపాయలు ఖర్చుపెడతున్నారన్నారు. పరీక్షలు సరిగా నిర్వహించక, భర్తి చేయడంలో ప్రభుత్వం విఫలంచెందడం వలన నిరుద్యోగులు మానసిక ఆందోళన చెందుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే ప్రకటించి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలే జీవితానికి పరిష్కారం కాదని యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాబోవు కాలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాన్ని బిఎస్పి పార్టి ఆద్వర్యంలో నిర్మించనున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చదువుక్ను ప్రతిఒక్క నిరుద్యోగికి ఉద్యోగకల్పనకు ఎంతో కృషిచేస్తామని నిరాశచెందవద్దని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతాప్, విజయకాంత్, శ్రీనివాసరావు, వినోద్, నరేష్, రమేష్, కాంతారావు, సత్యనారాయణ, తదితరులు ఆయన వెంటున్నారు.

# ఘనంగా గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామికి విష్ణుసహాస్రనామార్చన



*గార్ల, డిసెంబర్19 ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామికి భక్తులు భక్తిశ్రద్దలతో విష్ణుసహాస్ర నామర్చన ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస వ్రతమహోత్సవంను పురష్కరించుకొని రెండవ రోజు సోమవారం ఆలయంలో అర్చకులు రామాయణం రామాచార్యులు స్వామివారి, అమ్మవారలకువేదమంత్రోత్సరణాలతో అభిషేకాలు చేసి పట్టువస్త్రాలు సమర్పించి గంధం, పసుపు, కుంకులు సమర్పించి వివిధ రకాల పూలతో ఘనంగా అలంకరించి పూజా మండపంలోకి వేంచేంపు చేసినారు. భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్ కవితదంపతులు స్వామివారికి పసుపు, కుంకుమలు, వివిధ రకాల పూలు, పూల మాలలు సమర్పించి పూజలు కూర్చొని కుం కుమా అర్చనాలను భక్తిగా చేశారు. అర్చకులు రామాయణం రామాచార్యులు మాట్లాడుతు మాసానాం మార్గశిర్షోహం మార్గశిర మాసం కన్నా గొప్పది మరేది లేదని సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడు అన్నారని తెలిపారు. సూర్యభగవానుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన రోజును ధనస్సుం క్రాంతిగా పిలుస్తారని, నెలరోజులు చేసే దీక్షను శ్రీవ్రతం అంటారన్నారు. గోదాదేవి అమ్మవారు శ్రీవ్రతంను ఆచరించి నెలరోజులు రోజుకు ఒకద్రావిడ పాశురంస్వామి వారికి విన్నపం చేసి మోక్షప్రాప్తి పొందిందని, అలానే వివాహం కాని ఆడపిల్లలు శ్రీవ్రతం చేసినా చక్కటి వరుడితో కళ్యాణం జరుగుతుందని, ఈమాసంలో అసత్యములు ఆడక, ధర్మమార్గంలోనే నడుస్తు స్వామివారి కృపకు ప్రాప్తు అవుతారని సూచిం చారు. ఈకార్యక్రమంలో భక్తులు సాయిశ్రావణి, సాయి మణికంఠ, ఉప్పల అనిప్రియా, హరీష్, తదితరులున్నారు.

# ప్రజా ఉద్యమాలే కమ్యూనిస్టుల ఊపిరి

## మండల విస్తృత స్థాయి సమావేశంలో పాలడుగు



*చింతకాని,డిసెంబర్ 19, ప్రభాతవార్త :*
చింతకాని ప్రజా ఉద్యమాలే కమ్యూనిస్టులకు ఊపిరి లాంటివని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ తెలిపారు చింతకాని మండల కేంద్రంలోని సీపీఐ ఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా పాలడుగు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన రూ 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు పెంపు, రేషన్ కార్డులు, పేదవారికి ఇల్లు, ఇళ్ల స్థలాలులు పంపిణీ చేయడంతో పాటు మిగిలిపోయిన పోడు భూముల, పార్ట్ బి సర్వే చేయని భూములను సర్వే చేయించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్యలు సమస్యలపై ఇచ్చిన హామీలను సత్వరమే అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి జరగడానికి కావాల్సిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలపై అఖిలపక్షం ఏర్పాటు చేసి అన్ని పక్షాల అభిప్రాయాన్ని తీసుకొని రాష్ట్ర అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టులు ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజలతోనే ఉంటూ ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు, నన్నక కృష్ణ మూర్తి, మద్దిన్ని బసవయ్య, కె వీరబాబు, రాచబంటి రాము, మద్దిన్ని బసవయ్య, వంగా గోపయ్య, దేశబోయిన ఉపేందర్, గడ్డం రమణ, పులి యజ్ఞనారాయణ లింగమ్ కోటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# ఎమ్మార్పిఎస్, అనుబంధ సంఘాల కమిటీల ఎన్నిక



*మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త*
ఎం.ఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పిఎస్, ఎం.ఎస్‌పి, ఎం.ఎం.ఎస్ జిల్లా నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పిఎస్, ఎం.ఎస్.పి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్‌మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌కుమార్‌మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటాన్ని మరింత ఉధృతం చేసేవిధంగా మాదిగలు సిద్ధం కావాలన్నారు. నూతన కమిటీలో భాగంగా ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షునిగా శాగంటి రమేష్, జిల్లా అధికార ప్రతినిధిగా పొలెపాక ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇరుగు రవిలను ఎన్నుకున్నారు. ఎం.ఎస్.పి నుండి జిల్లా అధ్యక్షునిగా పొలెపాక ఎల్లయ్యమాదిగ, అధికార ప్రతినిధిగా మిడతపల్లి యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా సంగపొగు శ్రీనివాస్‌లతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఎం.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షురాలుగా కత్తుల రేణుకమాదిగ, జిల్లా అధికార ప్రతినిధిగా మంద సావిత్రిమాదిగ, ప్రధాన కార్యదర్శి కృష్ణవేణిలను ఎన్నుకున్నారు. ఎం.ఎస్.పి జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా ఎం.డి రజియా, జిల్లా అధికార ప్రతినిధిగా బోడ సునిత, ప్రధాన కార్యదర్శిగా కుంట రజితముదిరాజ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్‌మాదిగ, జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతిమాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్‌మాదిగ, రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌మాదిగలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాశం సాంబయ్యమాదిగ, అబ్బూరి వినోద్‌రెడ్డి, చలగొల్ల వెంకన్నమాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై బిఎల్ఓలకు శిక్షణ



*చింతకాని,డిసెంబర్ 19, ప్రభాతవార్త :*
మండల పరిధిలో ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, బిఎల్ఓ యాప్ వంటి విషయాలపై మంగళవారం చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో బి ఎల్ ఓ లు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకాని తహ సిల్దార్, ఏఈఆర్ఓ అనంతుల రమేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటరు నమోదుకై స్పెషల్ సమ్మరీ రివిజన్ 2 ను ఏర్పాటు చేసి బిఎల్ఓలకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇచ్చారు బిఎల్ వోలు తమ ప్రాంతంలోని అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండి ఫారం 6,7,8 పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు తప్పులు లేకుండా ఓటరు జాబితాను నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, మాస్టర్ ట్రైనర్స్ బిఎల్ ఓలు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా

**తొర్రూరు,డిసెంబర్ 19,ప్రభాతవార్త**

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడా యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూరు పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.సంఘం యూనియన్ అధ్యక్షుడు ఇట్టేట సోమారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛారి ఝాన్సీ రెడ్డిలు ముఖ అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉదో ్యగం విరమణ అనంతరం ప్రతి ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమాలు చూపడుతూ,ప్రశాంత జీవితం గడపాలన్నారు.సమాజంలో మీ సేవలు గొప్పవని,భావితరాలకు రిటైర్డ్ ఉద్యోగులు దిశ నిర్ధేశం చేయాలన్నారు.విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి



తీసుకెళ్లి పూర్తిస్థాయిలో పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానన్నారు.రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరిక మేరకు తొర్రూరులో విశ్రాంత ఉద్యోగులకు భవనం,ఏటీవో కార్యలయం,వెల్నెస్ సెంటర్ ఏర్పాటు లాంటి సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు.అనంతరం విశ్రాంత ఉద్యోగులు యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డిలకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మైస మారయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్య,ఉపాధ్యక్షుడు ప్రసాద్ రావు,రాష్ట్ర కౌన్సిలర్ విశ్వనాథ్ చారి,మండల అధ్యక్షుడు కోటయ్య,కార్యదర్శి ఎండి యాకుబ్ అలీ,కృపాకర్ రాజు,కమలాకర్ స్వామి,జనార్ధన్ రాజు,కృష్ణా రెడ్డి,సోమయ్య,ఎస్బిఐ మేనేజర్ నాగభూషణ చారి,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## యువత స్వశక్తితో రాణించాలి : ఎమ్మెల్యే మురళీనాయక్

**నెల్లికుదురు,డిసెంబర్ 19, ప్రభాతవార్త**



యువత స్వశక్తితో,తాను ఎంచుకున్న రంగంలో రాణించి జీవితంలో ముందుకు పోవాలని స్ధానిక ఎమ్మెల్యే మురళినాయక్ అన్నారు. గురువారం మండలంలోని కాచికల్ క్రాస్‌రోడ్డు సమీపంలో కాంగ్రేస్ పార్టీ యువనాయులు,జిల్లా కాంగ్రేస్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ ఏర్పాటు చేసుకున్న వినాయక ప్యామిలీ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా స్ధానిక పార్టీశ్రేణులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు యాదవరెడ్డి, జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డిలతోపాటు నాయకులు, కార్యకర్తలు, భందువులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపుడి నృత్యంలో శ్రీ నలంద విద్యార్థులు

**తొర్రూరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త**

కూచిపుడి నృత్యంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన శ్రీనలంద విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అచీవర్ ఆయన కీర్తి అర్ట్స్ అకాడమి వారు హైదరాబాద్‌లోని రవింద్రభారత్‌లో కార్తిక మాసం మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కూచిపుడి నృత్యంలో ప్రతిబను కనబరిచారు.ఈ కార్యక్రమ ముఖ్య అతిథులైన అప్పల శ్రీనివాస్ గుప్త రామదాస్ తేజావత్,దైవజ్ఞ శర్మల చేతుల మీదుగా నటరాజ శివ నాట్యపురస్కార్ ప్రశంస పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవిందర్ మాట్లాడుతూ నృత్యంలో పాల్గొన్న విద్యార్థులను ఇంక మరిన్ని ప్రదర్శనలు ఇస్తూ ముందుకు వెళ్ళాలని అన్నారు. విద్యార్థులతో పాటు డ్యాన్స్ మాస్టర్ రాజేందర్‌ను అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఎజియం రాంకీ, మహేష్, శ్రీహరి, అకడమిక్ డిన్ యాకన్న,అశ్విని,పుష్ప,స్వేతరెడ్డి,తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఐఎన్‌టీయూసీలో చేరిన టీబీజీకేఎస్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :**

మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి కార్యదర్శి బానోతు కృష్ణతోపాటు 50 మంది కార్యకర్తలు మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరగా అందరికి యూనియన్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్, సామా శ్రీనివాసరెడ్డి, నామా వెంకటేశ్వరరావు, సోమరాజు, ఏఎం చారి, జీవి, అజీజ్ అహ్మద్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19 :**

మండ లంలోని కూనవరం గ్రామానికి చెందిన పాటి సిద్ది విఘ్నేశ్వర్ జూనియర్ నేషనల్ పుట్ బాల్ ఎస్‌జీఎప్ క్రీడలకు ఎంపికైన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించి రూ.10వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు : పోస్టల్ ఎస్‌పిఎం



**నెల్లికుదురు, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పోస్టల్ శాఖ ఎస్‌పిఎం అన్నారు.మండలంలోని మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన పోస్టాఫీసులో బిపిఎం 37సంవత్సరాలు సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి,మంగళవారం బిపిఎంగా పదవి విరమణ పొందుతున్న ఎర్రబెల్లి నవీన్‌రావుకు మేచరాజుపెల్లి పోస్టాఫీసులో వారు చేసిన సేవలను గుర్తు చేస్తు ఎర్రబెల్లి నవీన్‌రావు,మాదవి దంపతులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్‌పిఎం దంపతులను సన్మానించారు. బిపిఎంలు ఉమా మహేష్, సతీష్, శ్యాం,ప్రశాంత్,మహేష్,వెంకటేష్,ఇడిడిఏ ఉప్పలయ్య, అశోక్‌లతో పాటు పలువురు పోస్టల్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ఎంహెచ్‌డి రాష్ట్ర యువసేన అధ్యక్షుడు

**అశ్వాపురం,డిసెంబర్19,ప్రభాతవార్త.**

రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం ఖమ్మం ఆయన క్యాంపు కార్యాలయంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌డి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కాకాని కొండలరావు ఉమ్మడిఖమ్మం జిల్లా యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

**తొర్రూరు,డిసెంబర్ 19,ప్రభాతవార్త**




విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఓ.జ్యోతి తెలిపారు.పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో అండర్–14,17,19 విభాగాలు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి.ఉమ్మడి పది జిల్లా నుంచి 600 క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఎసీజీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి,రాష్ట్ర పరిశీలకులు అంతటి శంకరయ్య,జిల్లా క్రీడా కన్వీనర్ చెడుపల్లి తొలి రోజు బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు.రాష్ట్రస్థాయి పోటీల్లో రింగ్‌లోకి దిగిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ ధైర్యం ఉన్నవారే బాక్సింగ్ లో రాణిస్తారని,ఈ ఆటకు నిరంతర సాధన అవసరమని తెలిపారు.విద్యతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని,ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయని తెలిపారు.పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు.రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి పోటీల్ల ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు.క్రీడా ధ్రువపత్రాలు ఎంతో విలువైనవని, ఉన్నత విద్య నభ్యసించేందుకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల నిమిత్తం ప్రభుత్వం 2శాతం క్రీడా కోటా వర్తింప చేస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్య క్రమంలో సాంకేతిక పరిశీలకులు పార్ధసారథి, వ్యాయామ ఉపాధ్యాయులు సునీల్, విజయ్ చందర్, సత్యనారాయణ, ఎస్‌జీఎఫ్ఐ ప్రతినిధులు,ఆయా జిల్లాల క్రీడాకీరులు,కోచ్‌లు పాల్గొన్నారు.

# మంత్రి చొరవతో ప్రారంభమైన బిటీ రోడ్డు పనులు

**రూ. 34 కోట్ల అంచనావ్యయంతో నిర్మాణం**

**ఈ రోడ్డు నిర్మాణంతో మేడారంకు తగ్గనున్న దూరం**



**కొత్తగూడ డిసెంబర్ 19 ప్రభాతవార్త**

కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన రోడ్డు పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. నూతనంగా పదవీ భాధ్యతలు చేపట్టిన మంత్రి సీతక్క చొరవతో బిటి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. తనను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన సీతక్క వాటిని నిలబెట్టుకునే ప్రయత్నాలకు అప్పుడే శ్రీకారం చుట్టారు. గత ప్రభుత వ్వం హయాంలో రూ. 34 కోట్ల అంచనా వ్యయంతో మండలంలోని కొత్తపెల్లి-దుబ్బగూడెం గ్రామాల మధ్యన మంజూరైన బిటి రోడ్డు నిరా ్మణ పనులు ముందుకు కొనసాగక నిలిచిపోయాయి. కంకర మాత్రం పోసి వదిలేయగా బిటి రోడ్డు పనులకు మోక్షం లేకుండా పోయింది. రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా వదిలేయడంతో మార్గమధ్యంలోని గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారు. కాగా ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీ నేపథ్యంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకున్నాయి. కొత్తపల్లి క్రాస్‌రోడ్డు నుండి పెగడపల్లి, లడాయిగడ్డ, ముస్మి, కర్ణగండి, కామారం, పూనుగొండ్ల మీదుగా దుబ్బగూడెం వరకు ఈ రోడ్డు బిటి రోడ్డుగా మారనుంది. మంత్రి సీతక్క సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించిన నేపథ్యంలోనే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. సీతక్క మంత్రిగా భాధ్యతలు చేపట్టడంతో కొత్తగూడ, గంగారం మండలాల్లోని గ్రామాలు ఇక అభివృద్ధి చెందనున్నాయని, తమ కష్టాలన్నీ తొలిగిపోతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. అభివృద్ధి పనులకు మోక్షం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.

# వామ్మో.. ఇన్ని కనెక్షన్‌లా..!

**ప్రమాదకరంగా విద్యుత్ స్థంభం**

**కొత్తగూడ డిసెంబర్ 19 ప్రభాతవార్త**

ఎప్పుడో గ్రామానికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసినప్పుడు నాటిన విద్యుత్ స్థంభమది. దానికి ఇచ్చిన గృహ కనెక్షన్ సర్వీస్ వైర్ల సంఖ్య క్రమంగా ఎక్కువ కావడంతో స్థంభం కనపడని పరిస్థితి ఏర్పడింది. ఇలా ఉన్న ఈ విద్యుత్ స్థంభం వల్ల ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడమండల కేంద్రంలో రోడ్డు ప్రక్కన టీస్టాల్ వద్ద ఉన్న విధ్యుత్ స్థంభం పరిస్థితి ఇది! ఈ విద్యుత్‌పోల్ ఊరు వెలిసినప్పుడు వేసిందని, ప్రస్తుతం అది ప్రమాదకరంగా మారిందని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఆ స్థంబానికి దాదాపు 30 కన క్షన్ ్ర ఉండడంతో వైర్లన్ని గజిబిజిగా తయా



రయ్యాయని, స్థంభం నుండి దూరంగా ఉన్న సర్వీస్ వైర్లు కిందికి వేలాడి తెగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థంభాన్ని తొలగించి దానితో పాటు రెండు విధ్యుత్ స్థంభాలు కొత్తవి వేసే విధంగా విధ్యుత్ శాఖ అధికారులతో మాట్లాడాలని స్థానిక సర్పంచ్ రణధీర్ ను కోరుతున్నామని గ్రామస్తులు తెలిపారు.

# జంగాలపల్లికి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి



**గంగారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

గంగారం మండలంలోని జంగాలపల్లి గ్రామానికి రాత్రి వేళలో గతం నడిపిన ఆర్టీసి బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించాలని గ్రామ సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం గ్రామస్తులతో కలిసి నర్సంపేటకు తరలివెళ్లిన సర్పంచ్ అక్కడ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. నర్సంపేట నుండి జంగాలపల్లి గ్రామానికి గతం లో రాత్రివేళ కూడా బస్సు నడిపించారని, ఈ సౌకర్యాన్ని మధ్యలో తొలిగించారని డిఎంకు వివ రించారు. దీనివల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, దీనిపై ధృష్టి సారించి వెంటనే జంగాలపల్లికి బస్సు సౌకర్యం పునరుద్దరించాలని విజ్ఞప్తి చేసారు. డిఎంను కలిసిన వారిలో మాలోతు లాలు, శంకర్, కుషిందర్, జనార్ధన్, గణేష్, రాజు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

**గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నియామకాలలో దివ్యాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని విహెచ్‌పిఎస్ మండల కార్యదర్శి రుద్ర తిరుపతి విజ్ఞప్తి చేసారు. దివ్యాంగులకు పంచాయతి నుండి పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. దివ్యాంగులందరిరీ బస్సులు, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, మహిళా దివ్యాంగులకు వారి రక్షణ కొరకు వికలాంగుల ప్రత్యేక చట్టం-2016ను అమలు చేయాలని, దానికి చట్టబద్దత కలి ్పంచాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం వికలాంగబంధును అమలు చేయాలని, నూతనంగా వివాహం చేసుకునే దివ్యాంగులకు కళ్యాణలక్ష్మి, షాదీము బారక్ పథకం అమలు చేయడంతో పాటు రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని కూడా అందజేయాలని కోరారు. నకిలీ దివ్యాంగ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. నడవలేని పరిస్థితిలో ఉన్న దివ్యాంగులకు పంచాయతి కార్యదర్శులద్వారా ఆసరా పెన్షన్లు అందజేయాలని తిరుపతి విజ్ఞప్తి చేసారు.

# నేలవంచ ప్రత్యేక పంచాయతి ఏర్పాటు చేయాలి



**గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న నేలవంచ, దొరవారి తిమ్మాపురం గ్రామాలను కలిపి నేలవంచ కేంద్రంగా ప్రత్యేక గ్రామపంచాయతి ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూర్యసీతక్కను మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలోని ఆమె ఛాంబర్‌లో కలిసి నేలవంచ గ్రామస్తులు వినతి పత్రం అందజేసారు. అదేవిధంగా నేలవంచ, దొరవారితిమ్మాపురం గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. సరైన రోడ్డు సౌకర్యం లేక తమ గ్రామాలు వర్షాకాలంలో బయటి ప్రపంచంతో సంబంధాలు కోల్పోతా యని వివరించారు. ఈ రెండు గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మూతి పాపారావు, ఈసం శ్రీను, పూనెం నాగేశ్వర్‌రావు, ఈసం వీరభద్రం, చీమల నర్సయ్య, కల్లి భిక్షం, మద్దెల సురేష్, ఎలుగొండ ముత్తయ్య, కత్తుల నగేష్, ఈసం శ్రీనివాస్, మూతి భద్రి తదితరులు ఉన్నారు.

# గూడూరు వార్త

**గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం**

## గాంధీనగర్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభం



**కొత్తగూడ డిసెంబర్ 19 ప్రభాతవార్త**

కొత్తగూడ మండలకేంద్రంలోని గాంధీనగర్ ఆవాస ప్రాంతంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ మెల్లెల రణధీర్, ఎంపీపీ బానోత్ విజయ రూప్‌సింగ్ కొబ్బరియాలు కొట్టి మంగళవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అంతర్గత రోడ్లు వేయడం జరగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లెల బాబు, సిద్దబోయిన లక్ష్మినారాయణ, మల్లెల సారయ్య, తాటి నవీన్, పాఖాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తగూడ డిసెంబర్ 19 ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన దొంతి మాధవరెడ్డిని కొత్తగూడ మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారంమర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కొత్తగూడ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, వేలుబెల్లి సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మ సురేందర్ మరియు యువ పాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి



**గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయా లని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ కోరారు. గూడూరులో మంగళవారం నిర్వహించిన మాలమహానాడు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్త సర్కారులో మాలలకు నామినేటెడ్ పదువుల్లో, మంత్రి పదవుల్లో ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్ చేసారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా సక్రమంగా ఖర్చు చేయాలని కోరారు. మాలమహానాడు నాయకులు తవ్వల జయపాల్, చీదురు వెంకన్న, బెజ్జం రమేష్, చీదురు హరీష్, కనుకుల యాకాంతం, సదువాల కళ్యాణ్, సింగుడాల శర్వానంద్, తవ్వల మునీందర్, జమాండ్ల శేఖర్, దార సాత్విక్ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రుపకల్పనకు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి :**

మంగళవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ డిసెంబర్ 20వ తేదీ నుండి ఈ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలియజేస్తూ 2024 జనవరి 6నుండి 22వ తేదీ వరకు అభ్యంతరాలు అందజేయ వచ్చన్నారు. జనవరి ఆరవ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించ నున్నామని ఫిబ్రవరి 8న తుది ఓటర్ల నమోదు జాబితాను ప్రకటిస్తామన్నారు. బిఎల్ ఒలకు, సూపర్‌వైజర్‌లకు ఓటర్ల జాబితా నమో దుపై



శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మృతుల ఓటర్ల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేస్తామని వాటి తొలగింపుపై స్థానికంగా విచారణ చేపడుతామని పార్టీ ప్రతినిధులు సహకరించా లన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌శాతంపై పట్టణ ప్రాంతాలలో 60శాతం నమోదు కాకపోవడం తమ దృష్టికి వచ్చిందని గ్రామీణ ప్రాంతంలో ఓటింగ్‌శాతం 90శాతానికి చేరు కుందన్నారు. పట్టణ ప్రాంత ఓటర్లను చైతన్య వంతులు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు సురేష్ నాయుడు, వెంకన్న, కన్నా, రాము, శివ రాజు, విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పర్వదినానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

క్రిస్మస్ పర్వదినానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులు, క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులతో క్రిస్మస్ పండుగ నిర్వహణపై జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధ్యక్షతన సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాయిని మాట్లాడుతూ క్రిస్మస్‌తో పాటు అన్ని పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. పండుగలను నిర్వాహణలో అందరి సహాయ సహకారాలు అవసరమని పేర్కొన్నారు. సమన్వయంతో పండుగ నిర్వహించి ప్రత్యేకంగా పేరును తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి వెయ్యి దుస్తుల పంపిణీతో పాటు, ఫెస్ట్ నిర్వాహణకు రెండు లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. క్రిస్మస్ పండుగ నిర్వాహణలో అన్ని విభాగాల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పండుగ నిర్వాహణలో ఏ సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని





ఆదేశించారు. వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఏ భారీ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చెపడుతామన్నారు. ఈ సందర్భంగా ఫాస్టర్లకు క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫాస్టర్లు, క్రైస్తవులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా కేక్‌ను కట్ చేయించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇవి. శ్రీనివాసరావు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు ఎల్.రమేష్, శ్రీనివాస్, ఏసీపీ కిరణ్‌కుమార్, ఫాస్టర్లు ఐజాక్, మంద కుమార్, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విశ్వవిద్యాలయానికి చట్ట బద్ధతవిభజన హామీలో గిరిజన యూనివర్సిటీ మంజూరు

**మొదటి పేజీ తరువాయి :**

డిసెంబర్ నెలలో రామప్పకు రాష్ట్రపతి వచ్చిన సందర్భంగా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని తాను కోరడం జరిగిందని అన్నారు. 2014 లో రాష్ట్ర విభజన హామీ ప్రకారం ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఆనాటి కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడం జరిగిందని, దీనితో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని తెలిపారు. అన్ని రకాలుగా వెనుకబడిన ములుగు జిల్లా అభివృద్ధి చెందుతుందని, గిరిజన యూనివర్సిటీకి 889 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని



అన్నారు. వీలైనంత త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వం పై ఒతి _డి తీసుకువస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

# సిఎంఆర్‌లో బియ్యం సరఫరాలో ములుగు జిల్లా క్లీన్ చీట్

**96 శాతం బియ్యం ప్రభుత్వానికి అందజేత**

**డిసెంబర్ 31 లోగా మిగతా 4 శాతం పూర్తి**

**తెలంగాణ రాష్ట్రంలో 3వ స్థానంలో ములుగు**

**అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి**

ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో సిఎంఆర్ రైస్ వ్యవహారంలో వెలుగు చూసిన భారీ కుంభ కోణంలో ములుగు జిల్లా క్లీన్ చీట్ గా ఉంది. సిఎంఆర్ బియ్యం ఇవ్వడంలో రాష్ట్రంలో ములుగు జిల్లా మూడవ స్థానంలో ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అయితే జిల్లాలో మాత్రం గతంలో ఒక రెండు రైస్ మిల్లులు మంగపేట మండలంలోని శ్రీదుర్గ రైస్ మిల్లు, ములుగు జిల్లా కేంద్రంలోని సాయి సహస్ర రైస్ మిల్లులు 2019-20 సీజన్ సిఎంఆర్ బియ్యం విషయంలో అవక తవకలకు పాల్పడటంతో పెండింగ్‌లో ఉన్నాయి.సాయి సహస్ర రైస్ మిల్లు ఒరిజినల్‌గా 2,834 టన్నులు బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా ఫైన్‌తో కలిపి 3,549 టన్నులు బియ్యం సివిల్ సప్లైకి బాకీ పడ్డా రు. అలాగే మంగపేట మండలం బోరు నర్సా పూర్ కు చెందిన శ్రీ దుర్గ రైస్ మిల్లు ఒరిజినల్‌గా 1386 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, ఫైన్‌తో కలిపి 1907 టన్నుల బియ్యం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఉత్తమ్ కుమార్ రెడ్డి సివిల్ సప్లై మంత్రిగా పదవీ బాధ్యతలు





చేపట్టిన వెంటనే సివిల్ సప్లై అధికా రులతో సమీక్షా సమావేశం నిర్వ హించి సిఎంఆర్ ధాన్యం, ఇవ్వా ల్సిన బియ్యంపై ఆరా తీశారు. సివిల్ సప్లై శాఖ రూ. 56 వేల కోట్ల అప్పులు ఉండగా, అందులో రూ. 11 వేల కోట్లు నష్టాల్లో ఉన్నట్లు ప్రాథ మికంగా నిర్ధారణకు వచ్చారు. గతంలో ప్రధానంగా రాష్ట్రంలో కొంత మంది మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం మిల్లింగ్ చేయడంలో పలు అవినీతి అక్రమాలకు పాల్పడినందునే మిల్లుల్లో ఉన్న ధాన్యం నిల్వలను కాజేసినట్లు పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై ధాన్యం అమ్ముకున్న మిల్లర్ల పై ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు సన్నద్ధం అయినందున, మిల్లర్లు అట్టి ధాన్యంకు సంబంధించిన డబ్బులను ప్రభుత్వానికి చెల్లి స్తామని పేర్కొంటున్నారు.

## ఎమ్మెల్యేను కలసిన డియంహెచ్‌వో

మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ నుండి భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌ను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీష మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, డిపివో రుక్ముద్దీన్‌లు ఉన్నారు.

## కొత్త రేషన్ కార్డులు,పింఛన్ల కోసం 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**మొదటి పేజీ తరువాయి :**





నిర్వహిస్తామని,కొత్త రేషన్ కార్డులు,పింఛన్లు,హౌసింగ్‌పై గ్రామ సభలో నిర్ణయం మేరకు లబ్దిదారులను ఎంపిక చేస్తామని పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసే బియ్యం పక్కదారి పట్టకుండా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చారు.

## జెరూసలేం బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-సుబేదారి:



కాజీపేటలోని 51వ డివిజన్ శాంతినగర్‌లోని జెరూసలేం బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ ఐజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పాస్టర్ ఐజాక్, కార్పొరేటర్ శ్రీమాన్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

దేవరుప్పుల, డిసెంబరు 19 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలం నల్లకుంటతండా, కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిని, ఝాన్సీ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట తండా కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మంగ్య, బానోతు వెంకన్న, భాస్కర్, బాబు, శ్రీకాంత్, గ్రామపార్టీ యూత్ ఉపాధ్యక్షుడు బానోతురవి, యూత్‌నాయకులు అరుణ్, సుమన్, నరేష్‌నాయక్, కామారెడ్డిగూడెం సీనియర్ నాయకుడు వాడపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.